# ట్రైబల్ మ్యూజియం పనులు పర్యవేక్షించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి



భద్రాచలం ఐటిడిఏ, సూర్య(మేజర్‌న్యూస్)- గిరిజన ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా పర్యాటకుల కోసం ముస్తాబు చేస్తున్న ట్రైబల్ మ్యూజియం పనులు ఈనెల 20వ తేదీ నాటికి పూర్తి కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

2లో

సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 11, మార్చి 2025
8 పేజీలు





# ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాచలం, ఐటీడీఏ, సూర్య(మేజర్‌న్యూస్) - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో విద్యాబోధన విద్యార్థుల కు వరంగా మారనున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం అంజనాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్‌లో కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను జిల్లాలో ప్రారంభించామన్నారు.బూర్గంపాడు మండలంలో అంజనాపురం, మొరంపల్లి బంజారా, బూర్గంపాడు 2, నాగినేని ప్రోలు, సారపాక లోని గాంధీనగర్ పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు.

2వ పేజీలో...



# అర్ధరాత్రి మిర్చికి నిప్పు పెట్టిన గుర్తుతెలియని దుండగులు

**70 కింటలు మిర్చి దగ్ధం.. సుమారు రూ 12 లక్షలు నష్టం**

**ప్రభుత్వమే ఆదుకోవాలని లబోదిబోమంటున్న రైతు**

**నిందితుల కోసం జాగిలం తో రంగంలోకి దిగిన నార్కోటిక్ డాగ్ "షేర్"**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- మండలం పరిధిలో వెంకట్రావు పేటకు చెందిన పానగంటి పురుషోత్తం అనే రైతు ఎండుమిర్చి రాసికి ఆదివారం అర్ధరాత్రి సమయంలో నిప్పు వంటించారు. బాధితుని ఫిర్యాదు మేరకు బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆరుకాలం కష్టపడి, సాగు చేసిన మిర్చి పంటకు నిప్పు పెట్టి, బూడిద పాలు చేసిన నిందితులను పట్టుకోవాలని, ప్రభుత్వం తమని ఆదుకోవాలని రైతుఆవేదన వ్యక్తం చేశాడు.

2లో




8లో

# రాయల్ పికిల్ సెంటర్‌ను ప్రారంభించిన తుంబూరు దయాకర్

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



7లో

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణించాలి :ఎమ్మెల్యే మట్ట

- స్వయం సహాయక సంఘాల ఉత్పత్తి ప్రదర్శన
- ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



2లో

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి మండలం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తి ప్రదర్శన కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించి మహిళలు ప్రత్యేకంగా స్వయంగా ఉత్పత్తి వస్తువులను పరిశీలించి, వారిని అభినందించినారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల సహకరిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం వారి కుటుంబ అభివృద్ధి కోసం ఉచిత బస్ ప్రయాణం, ఉచిత కరెంట్, 500 రూపాయలకు గ్యాస్ పథకం, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకులు ద్వారా రుణాలు ఇలా పలు కార్యక్రమాలు మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది తెలియజేసినరు.



8లో

# ఆకట్టుకున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన

సూర్య
www.suryaa.com
మంగళవారం 11, మార్చి 2025

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణించాలి :ఎమ్మెల్యే మట్ట

మొదటి పేజీ తరువాయి

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణించాలని సాటి మహిళగా మనందరం అత్యున్నతక స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే కోరినారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఐకెపి అధికారులు, ఏపీఎం, మహిళా ఉద్యోగులు, గ్రామ దీపికలు, డ్వాక్రా మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో హుండీ ఆదాయం లెక్కింపు

## 137 రోజులకు రూ.41.23 లక్షల ఆదాయం





**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో భక్తులు వేసిన మొక్కులు, కానుకలు గల హుండీలను సోమవారం విప్పి లెక్కించగా 24-10-2024 అక్టోబర్ 10 నుండి 2025 మార్చ్ 9వరకు 137 రోజులకు గాను మొత్తం రూ. 41,23,907, ఇంగ్లాండ్ 40 పౌండ్స్, జాంబియా-1 నోటు, భూటాన్ -1 నోటు, అమెరికా -173 డాలర్లు వచ్చినవి. అదేవిధముగా హుండీలలోని మిశ్రమ బంగారము, వెండిని మూటకట్టి తిరిగి హుండీలో వేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి, కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి. భేలి సింగ్ ల పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ లెక్కింపులో కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్, స్టాఫ్, రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసు సిబ్బంది, వివిధ సేవా సంస్థల వారు మొత్తం 150 మంది ,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బేబీ భవిత పుట్టినరోజు వేడుకలు..

## అనాధ ఆశ్రమంలో అన్నదానం..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -** తోట పణికుమార్, సాయి ప్రియ దంపతుల ముద్దుల తనయ భవిత పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రం అయినటువంటి అశ్వరావుపేట అమ్మ సేవా సాధనం అనాధ ఆశ్రమంలో భవిత పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును కట్ చేసి ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.ఈ క్రమంలోనే అమ్మమ్మ తాతయ్యలు బత్తుల నాగబాబు సుజాత దంపతులు పుట్టినరోజు జరుపుకుంటున్న భవితకు శుభాకాంక్షలు అందజేశారు.




# ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం

మొదటి పేజీ తరువాయి



ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కలెక్టర్ బూర్గంపాడు ఆశ్రమ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని తరగతి గదులు, మరుగుదొడ్లు, కిషన్ షెడ్ పాఠశాల ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా తరగతులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల కు పుస్తక పఠనంలో ఉన్న నైపుణ్యాన్ని హిందీ పాఠ్యపుస్తకాన్ని చదివించి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూవారికి గల ఆసక్తి పాఠ శాలలో విద్యాబోధన, అమలు చేస్తున్న మెనూపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదవటానికి వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని ఆదేశించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. మొరంపల్లి బంజర్ లో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొరంపల్లి బంజరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాపనకు వేపల గడ్డ బస్టాండ్ సమీపంలో సూచించిన నాలుగు ఎకరాల భూమిని పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట బూర్గంపాడు డిప్యూటీ తాసిల్దార్ నరేష్, బూర్గంపాడు ఎంఈఓ, పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు, మందిత అధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి మిర్చికి నిప్పు పెట్టిన గుర్తుతెలియని దుండగులు



10 ఎకరాలలో మిర్చి సాగు చేస్తున్నానని, 6 ఎకరాలలో వచ్చిన 70 క్వింటాల పంటను మంగళవారం మార్కెట్లో అమ్ముకుందామని ఆరబెట్టిన మిరపకాయలను గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో నిప్పంటించారని తన ఆవేదనను వ్యక్తం చేశాడు. అర్ధరాత్రి సమయంలో తనతోపాటు చుట్టుపక్కనున్న రైతులు, ప్రజలు మిర్చికి అంటుకున్న మంటను అదుపు చేయడానికి చాలా కష్టపడ్డారని, కానీ మంటలు ఉవ్వెత్తున ఎగసిపడుతుండడంతో లాభం లేకుండా పోయిందని అన్నారు, ప్రభుత్వం తమకు జరిగిన సంఘటనని దృష్టిలో ఉంచుకొని తగినంత నష్టపరిహారం ఇప్పించాలని కోరారు, ఈ ఘటనపై స్థానిక ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశానని అన్నారు, ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ షేర్ సహాయంతో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# కుటుంబ కలహాలతో కలతచెంది వ్యక్తి ఆత్మహత్య







## పురుగుల మందు సేవించి నాగేశ్వరావు మృతి

## సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** కుటుంబ కలహాలతో కారణంగా మనోవేదనకు గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జూలూరుపాడు మండలం తవిసి గుట్ట తండాలో జరిగింది.జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి వివరాలను వెల్లడించారు.తవిసి గుట్ట తండాకు చెందిన భూక్య నాగేశ్వరరావు(34) అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఇంట్లో నుండి వెళ్లిపోయాడని అతని ఆచూకీ కనబడడం లేదని విచారణ చేయవలసిందిగా నాగేశ్వరరావు సోదరుడు భూక్య ప్రసాద్ ఫిర్యాదు ఇచ్చాడని తెలిపారు.ఫిర్యాదు మేరకు దర్యాప్తును వేగవంతం చేసి నాగేశ్వరరావు చింతల తండ గ్రామ శివారు నగల భీముడు గండం గుట్ట పైన ఉన్నట్లు సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా వారి కుటుంబ సభ్యులతో గుట్టపైకి వెళ్లి చూడగా నాగేశ్వరరావు మరణించి ఉన్నాడని తెలిపారు.గుట్టపై నాగేశ్వరరావు పురుగుల మందు తాగి మరణించి ఉన్నాడని,గ్రామస్తుల సహాయంతో మృతదేహాన్ని గుట్టపై నుంచి కిందికి దించి నిమిత్తం కొత్తగూడెం తరలించినట్లు పేర్కొన్నారు.కుటుంబ కలహాల కారణంగానే తన అన్నయ్య మరణించినాడని మృతుడి తమ్ముడు భూక్య ప్రసాద్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసామని ఎస్సై రవి తెలిపారు.

# ట్రైబల్ మ్యూజియం పనులు పర్యవేక్షించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి

మొదటి పేజీ తరువాయి



సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను యూనిట్ అధికారులు, గిరిజన ప్రతినిధులు మ్యూజియం కమిటీతో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్ గ్రౌండ్, బోటింగ్ కు ఏర్పాటు చేస్తున్న చెరువును ప్లాస్టరింగ్ పెయింటింగ్ పనులు పది రోజులలో పూర్తి చేయాలని, మ్యూజియం పరిసరాల చుట్టూ పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని, స్వాగత ద్వారం పక్కన ఖాళీ స్థలంలో పర్యాటకులు సందర్శించే విధంగా అందంగా పార్కు ఏర్పాటు చేయాలని, అలాగే గిరిజన కల్చర్ కు సంబంధించిన వాల్ పెయింటింగ్ చిత్రాలను పరిశీలించి గిరిజనుల కట్టుబాట్లు మరియు వ్యవసాయం, జరుపుకునే పండుగల చిత్రాలు కనువిందు కలిగేలా వేయించాలని అలాగే పాతకాలపు ఇండ్లలో ఉండే వస్తువులు ఏ విధంగా అమరుస్తారో పూర్తిస్థాయిలో చూపరులకు ఆకట్టుకునేలా సర్దుబాటు చేయాలన్నారు. గిరిజనుల సాంప్రదాయమైన పెళ్లి తంతుకు సంబంధించిన వస్తువులు మరియు గిరిజనుల ఆరాధ్య దైవంకు సంబంధించిన చరిత్ర, దేవతల ప్రతిమలు, సమ్మక్క సారక్క గద్దెలు ప్రత్యేకంగ డిజైన్ చేయించి అమర్చాలని అన్నారు. సంబంధిత మ్యూజియం కమిటీ సభ్యులు పనులు వేగవంతం చేసి 20 తేదీన తప్పనిసరిగా అయిపోయే విధంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, డి ఈ హరీష్, ఏ ఈ రవి, ఏపీ ఓ పవర్ వేణు, ఈవో జిపి శ్రీనివాసరావు, హెచ్ ఓ చిట్టిబాబు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తునికి పండ్లు సేకరణకు వెళ్లిన వ్యక్తిపై అడవి పంది దాడి



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మండలం పరిధిలో బుగ్గ గిరిజన గ్రామ సమీపంలో కొమరం సూరిబాబు అనే గిరిజన రైతు వేసవి కాలం కావటంతో తునికి పండ్ల సేకరణ సమీప అటవీ ప్రాంతానికి వెళ్లి అవి సేకరిస్తుండగా అడవి పంది దాడి చేసింది. తీవ్ర గాయాలతో ఉన్న సూరి బాబు ని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుటాహుటిన ప్రధమ చికిత్స నిర్వహించిన డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని బంధువులకు సూచించారు.

## వంద పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోరం, జిల్లా కలెక్టర్ పాటిల్

### ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి- జిల్లా కలెక్టర్



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** త్వరలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న ఇల్లందు వంద పడకల ఆసుపత్రి స్థలాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెకె కాలనీ బస్ స్టాప్ వెనకాల సింగరేణి ఎంక్యూ క్వార్టర్స్ ను వెంటనే ఖాళీ చేయించి నిర్మాణం చేపట్టాలని సూచించారు.సింగరేణికి చెందిన సుమారు పది ఎకరాల స్థలంలో ఆసుపత్రి నిర్మాణం చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటివరకుఈ క్వార్టర్స్‌లో నివాసం ఉన్నటువంటి ఆర్ ఆర్ ప్యాకేజీ లబ్ధిదారులను వెంటనే ఖాళీ చేయించి నిర్మాణం చేపట్టాలని నిర్ధారించారు.రూ.38 కోట్ల తో నిర్మించనున్న ఈ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో పాటు విశాలమైన గదులు, ఆధునిక పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ. 11.50 లక్షలతో ప్రభుత్వ ఐటిఐ నిర్మాణాన్ని కూడా ప్రారంభించాలని సూచించారు. ఈ స్థల పరిశీలనలో సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య, తాసిల్దార్ రవికుమార్ , హెల్త్ డిపార్ట్మెంట్ డి ఈ విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని ఊటుపల్లి పంచాయతీ గ్రామ శివారులో కొలువైన శ్రీ శ్రీ సత్యమ్మ తల్లి 9 (నవమి) వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి గ్రామంలోని మహిళలు బోనం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారికి గ్రామ సేవ నిర్వహించారు . వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారిని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అమ్మవారిని చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.

## సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి

### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మహిళల ఔన్నత్యాన్ని సమాజంలో చాటి చెప్పి, మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మమరువలేనివని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, క్రాంతి జ్యోతి, మాతా సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం పాల్వంచ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యకు దూరమై, నిరక్షరాసులుగా ఉన్నా మహిళలకు, బలహీన వర్గాల మహిళలకు అక్షరాభ్యాసం చేయించిన ఘనత ఆమెదేనన్నారు. గ్రామాల్లోని మహిళలకు తానే స్వయంగా అక్కడకు వెళ్లి చదువు చెప్పిన ఘనత పూలేదన్నారు. ఆమె ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమానికి పాల్వంచ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ అధ్యక్షత వహించగా పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్వి ఆర్ కే ఆచార్యులు, పైడిపల్లి మనోహర్, కందుకూరి రాము, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, ముళ్ళపాటి శ్రీకాంత్, షేక్ షఫి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే కోరం సుడిగాలి పర్యటన







రూ కోటి 25 లక్షల అభివృద్ధి పనుల శంకుస్థాపన

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** ఇల్లందు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం శాసనసభ్యులు కోరం కనకయ్య సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన చేసారు.మొదటగా ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మోదులగూడెంలో రూ 15 లక్షల అంచనా విలువతో అంతర్గత సీసీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రాగబోయినగూడెం పంచాయతీ పరిధిలో రూ 20 లక్షల వ్యయం తో అంతర్గత సీసీ రహదారుల నిర్మాణంకు శంకుస్థాపన చేశారు.మండలంలోని ఇంద్రనగర్ పంచాయతీ పరిధిలో అంతర్గత సీసీ రోడ్స్, డ్రైన్ ఇంద్రానగర్ హిందూ స్మశాన వాటిక నుంచి సత్యనారాయణపురం వరకు మెటల్ రోడ్డు రూ 38 లక్షల అంచనా వ్యయం శంకుస్థాపన చేశారు. మామిడి గుండాల గ్రామపంచాయతీ పరిధిలో అంతర్గత సీసీ రోడ్స్ నిర్మాణం అంచనా విలువ రూ 19లక్షతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. చల్ల సముద్రం పంచాయతీ పరిధిలో రూ 10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రహదారుల నిర్మానానికి శంకుస్థాపన చేశారు. మండలం ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం అంచనా విలువ 25 లక్షలతో శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా పలు శంకుస్థాపన కార్యక్రమంలో శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని, ఈ ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించడానికి ముందుంటుందని తెలిపారు. రాబోయే కాలంలో నిరుపేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించి తీరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే మహిళల కు రాష్ట్ర మొత్తం తిరిగే విధంగా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసిన విషయం మీకు తెలిసిందేనని అదేవిధంగా రూ 500 లకే గ్యాస్ ఇంటింటికి అందిస్తుందని, ఆరోగ్య బీమా పథకం ద్వారా రూ 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తుందని, ప్రతి నిరుపేద బడుగు బలహీన మధ్యతరగతి ప్రజలకు 200 యూనిట్ల విద్యుత్తును అందిస్తుందని పేర్కొన్నారు. రేషన్ కార్డు ద్వారా సన్నబియాన్ని అందించేందుకు శ్రీకారం చుడుతుందని తెలిపారు. ఆత్మీయ భరోసా రైతు భీమా రైతు భరోసా ఇప్పటికే అందించిందని, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను ప్రతి ఒక్క అర్హురాలికి అందించేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, నియోజకవర్గ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మెట్ల కృష్ణ, మాజీ ఎంపీటీసీలు పూణెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, తాటి బిక్షం, మూతి కృష్ణ, తాటి రాంబాబు, మాజీ సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం లలిత, కుంసోత్ రాము, తాటి చుక్కమ్మ, చాట్ల భాగ్యమ్మ, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఆర్ ఎం కిరణ్, కాకాటి భార్గవ్, యువజన నాయకులు బండి ఆనంద్,ఆముదాల ప్రసాద్,డి శివ, సప్పిడి ప్రవీణ్, ఆఫ్రిత్, ఎట్టి హరికృష్ణ, మంచాల సురేష్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





బ్యాట్ పట్టి పోటీలను ప్రారంభించిన లేళ్ల వెంకటరెడ్డి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల కేంద్రలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎస్సై బాదావత్ రవి హాజరయ్యారు. క్రికెట్ టోర్నమెంట్ పోటీలను భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లేళ్ల వెంకటరెడ్డి కొబ్బరికాయ కొట్టి.. బ్యాట్ పట్టి ప్రారంభించారు.అనంతరం మొదటి మ్యాచ్‌కు టాస్ వేసారు. క్రీడాకారులు ముఖ్య అతిథులకు పరిచయమాయ్యారు. క్రికెట్ టోర్నమెంట్ను ఉద్దేశించి వెంకటరెడ్డి మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ అధ్యంతం స్నేహపూరిత వాతావరణం లో సజావుగా జరగాలని,క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. గ్రామీణ యువకుల్లోని ప్రతిభను గుర్తించేందుకు క్రీడలు దోహదపడ తాయన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులైన షఫీ, అజయ్, దినేష్ లకు, క్రీడాకారులకు వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, ఓబీసీ మండల అధ్యక్షుడు గోసు రామకృష్ణ (ఆర్కె),ధర్మరాజుల వెంకటనారాయణ, రామిశెట్టి రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, మిర్యాల కిరణ్ కుమార్, మెంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేవీపీఎస్, ఆవాజ్, ఆదివాసీ గిరిజన,ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకి ఘన నివాళ్లు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** ఆవాజ్, ఆదివాసి గిరిజన సంఘం, ఐద్వా కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రి పూలే కి ఘన నివాళులర్పించారు. స్థానిక ఏలూరు భవన్లో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ నబీ తో పాటు పలు సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో సావిత్రీబాయి పూలే ఒకరని,ఆమె దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయినిగ గనితికెక్కుందన్నారు. బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతులు, విద్య, సాంఘిక దురాచారాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలు సావిత్రీబాయిని కదిలించాయన్నారు.1848వ సంవత్సరంలో మహారాష్ట్రలోని పుణే లో ఒక ఇంట్లో బాలికల పాఠశాలను సావిత్రీబాయి ప్రారంభించిందని తెలిపారు.ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవ ర్ణాలకు నచ్చలేదని, దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడు లకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్ల డం, రాళ్లు విసరడం, అసభ్య పదజా లాన్ని వాడటం వంటివి చేసే వారని తెలిపారు.బాలికల చదువు కోసం, విద్యాభి వృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసిందని అన్నారు.ఈ కృషిని గుర్తించిన ఆనాటి ప్రభుత్వం 1851, నవంబర్ 16న విద్యాశాఖ ఆధ్వర్యంలో శాలు వాలతో ఘనంగా సత్కరించిందని పేర్కొన్నారు. అనాథ స్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పా టు చేయించారన్నారు. సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వితంతు వివాహాలు జరిపించిందని తెలిపారు. క్రాంతి జ్యోతిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రీబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుతూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో ఆవాజ్, కేవీపీఎస్, టిఏజిఎస్, ఐద్వా నాయకులు మన్నెం మోహన్ రావు, కృష్ణ,వజ్జ సురేష్, తాళ్లూరి పద్మ, రాజు, వీరయ్య, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, భద్రు, అయూబ్, నాంచారి, ఉమా, రమ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా దుస్తులు వితరణ



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని రాజు పాలెం హై స్కూల్ విద్యార్థులకు సోమవారం నారాయణపురం గ్రామానికి చెందిన శ్రీ కోగంటి సత్యనారాయణ కుమార్తె రజిత 5000 రూపాయలు విలువ గల క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మర్రి యశోద, వ్యాయామ ఉపాధ్యాయుడు తల్లపరెడ్డి గోపిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నీళ్ళకోసం నోళ్ళు తెరిచిన వరిపోలాలు

## -రైతులు ఆందోళన





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

సాగర్ ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరి పొలాలకు నీళ్ళు అందక నిద్రాలు బాసి నోళ్ళు తెరుచ్చకోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రాపల్లే మేజర్ కాలువ ద్వారా కొణిజర్ల, వైరా మండలలో సాగు చేసిన సుమారు 500 ఎకరాల వరిపోలాలు ఎండిపోతున్నాయి. నీటి ఎద్దడి దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందస్తుగా వార బంది పద్ధతి ద్వారా చర్యలు తీసుకోగా దానికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారని రేపల్లె కాలువకు నీళ్ళు ఇవ్వకుండా ప్రభుత్వం పాలకులు,అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ, రేపల్లె కు వెళ్ళే కాలువను లాకర్ తో గేట్లు మూసివేసి డైరెక్ట్ గా బోనకల్ మండలానికి నీళ్ళు పంపిస్తున్నారని ఆరోపిస్తూ ఎన్ ఎస్ పి అధికారులను నిలదీస్తే ప్రభుత్వం చెప్పినట్లుగా చేస్తామని మాకు సంబంధం లేదని పొంతన లేని సమాధానం చెప్పుతున్నారని దానికి నిరసిస్తూ రేపల్లె మేజర్ కాలువ ఆయకట్టు ప్రాంతాలలో వున్న పెద్దామునగాల, చిన్నమునగాల,రెడ్డిగూడెం, కొండవనమాల, కొత్తకా చరం,అస్థుగుర్తి రైతులు ,గొల్లినపాడు గ్రామ రైతులు ఆందోళన చేసారు. ప్రభుత్వ పాలకులకు రైతులందరిని సమానం చూడాలని నీళ్ళు లేక ఎండిపోతున్న వరిపొలాలకు సాగర్ నీళ్ళు అందించి పంటలను కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన

## -ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం.



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈ రోజు సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీ సులో టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు , కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మరియు జిల్లా కార్యవర్గం నివాళి అర్పించారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలు మరియు సంఘ సంస్కర్త, సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తసావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని రుగ్మతలను పారదోలాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యక్షులు ఎర్ర రమేష్,ఆయుష్ ప్రకాష్, సహాయ కార్యదర్శులు తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరి పెద్దినేని రాధా కృష్ణ ,పబ్లిసిటీ సెక్రటరి ఎర్రమల్ల శ్రీనివాస్, రుక్మరావు, బెజ్జంకి ప్రభా కరాచారి,దిలీప్,మన్మధరావు, వెంకట్రావు, లెనిన్ మొదలగువారు పాల్గొన్నారు.

# పూణే స్టడీ ట్రిప్ వివరాలు వెల్లడించిన మేయర్

## -హాజరైన కార్పొరేటర్లు



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

పూణే స్టడీ టూర్ ట్రిప్ వివరాలు మేయర్ నీరజ వివరించారు. సోమవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ పలువురు కార్పొరేటర్ లతో కలిసి తెలిపారు. ముత్తమాల రివర్ ప్రాజెక్టు100ఏళ్ల నీటి ఉధృతి అంచనా వేశారు. మూడు అడుగులు అధికంగా పొటేక్షన్ వాల్ నిర్మాణాలు చేశారు. పూణె నగరానికి గ్రౌండ్ వాటర్ రీచార్జీ కోసం చెక్ డ్యామ్లు నిర్మాణం చేశారు. ముత్తమాల నది లోపల 500 మీటర్లుకు ఘాట్లు ఏర్పాటు అక్రమ నిర్మాణాలు తొలగింపుతో ముత్తమాల రిజర్వ్ పరిరక్షణ మురుగు నీటి శుద్ధితో సేంద్రియ ఏరువులు, పార్కులకు తిరిగి నీటి వినియోగం(అండర్ డ్రైనేజి సిస్టమ్) ఏర్పాటు చేశారు.

**2. ఇంటింటి చెత్త సేకరణ**

స్వచ్ఛ కొ ఆపరేటివ్ సంఘాలతో ఇంటింటి చెత్త సేకరణ జరుగుతుంది. ఇంటింటి చెత్త సేకరణలో ర్యాడ్ పిక్కర్స్ స్వచ్ఛ సంఘాల నిర్వహణ బాగుంది. 2వేల మంది ర్యాడ్ పిక్కర్స్తో సంఘాలను ఏర్పాటు చేశారు. ప్రతి సభ్యులకు పుష్ కార్ట్స్ అందించారు. ప్రతి సభ్యురాలికి 200 ఇళు కేటాయించారు. యూజర్ చార్జీలు ప్రతి ఇంటికి రూ.65, అపార్టె మెంట్లు రూ.85, కమర్షియల్లో అధికంగా వసూళ్లు వ్యర్థాలను పరిశ్రవలకు అమ్మకాలకు జరపటం ద్వారా అధికంగా ఆదాయం తడి, పొడి, ప్లాస్టిక్, హానికారిక చెత్తను విడి విడిగా సేకరిస్తున్నారు. ఏ రోజు కారోజు శుద్ధి చేసి బయో గ్యాస్, సేంద్రియ ఏరువులు, పేపరు పరిశ్రమకు తరలిస్తున్నారు.

**3.పంక్షన్ హాల్స్లో వ్యర్థాల శుద్ధి**

ప్రతి ఫంక్షన్ హాల్లోను వ్యర్థాల శుద్ధి విదానం అమలులో ఉంది. ఫంక్షన్ హాల్ నిర్వాహకులే వ్యర్థాలను బయోగ్యాస్, సేంద్రియ ఏరువులు ఉత్పత్తి ర్యాడ్ పిక్కర్స్ కూడా ఫంక్షన్ హాల్స్లో బయో గ్యాస్, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు.(వారికి ట్యాక్స్ మినహాయింపు ఇచ్చారు)

**4. మహిళ సంఘాలు ఏర్పాటు:**

1నుంచి 20 మందితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అధ్యక్షురాలు, ఉప అధ్యక్షురాలు, కార్యదర్శి ముగ్గురుతో బ్యాంకు ఎకౌంట్స్ ఏర్పాటు దీని ద్వారా అవినీతి తగ్గుతోంది. ప్రతి ఐదుగురు సభ్యురాలు కలిసి ఉమ్మడిగా వ్యాపారం చేస్తున్నారు.

5, ట్రాంజెండర్లుకు ఉపాధి కోసం సెక్యూరిటీ, ఇతర అవసరాలకు ఉద్యోగాలు కేటాయించారు. పురుషులతో సీఐజీ(కమ్యూడిటీ ఇన్ఫ్రట్రస్ట్ గ్రూప్) సంఘాలను ఏర్పాటు చేశారు.

6, కుక్కల అపరేషన్ బాగుంది. పూణెలో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పశుసంవర్ధశాఖ నిర్వహిస్తోంది. ఆపరేషన్ తర్వాత కుక్కలు ఆరోగ్యంగా బలంగా ఉంటున్నాయి. పూణే నగరంతా కార్పొరెట్ కంపెనీలనుంచి C.S.R. ఫండ్సన్ ను మెడికల్ కాలేజి, స్కూల్సు, సర్కిల్స్ కి అభివృద్ధికి ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు కార్పొరేటర్లు, కొత్తపల్లి నీరజ, కర్నాటి కృష్ణ, బి జె క్లెమేట్, మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్ కుమార్,ఈ ఈ కృష్ణలాల్ పాల్గొన్నారు.

# స్వర్గీయ రామినేని శ్రీనివాస్‌కు సంతాపం తెలిపిన టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గం



**ఖమ్మం సూర్య న్యూస్**

తెలంగాణ ఉద్యమకారుడు, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ స్టేట్ ట్రెజ రర్ మరియు ప్రభుత్వ ఆబ్కారీ శాఖ సూపరిండెంట్ రామినేని శ్రీనివాస్ గారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా టీఎన్జీ వోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఉద్యోగ సంఘాల నేతగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొ న్నారు. వారి మృతి బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీసులో జిల్లా కార్యవర్గం రామినేని శ్రీనివాస్ కి నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్,ఆయుష్ ప్రకాష్, సహాయ కార్యదర్శులు తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరి పెద్దినేని రాధా కృష్ణ,పబ్లిసిటీ సెక్రటరి ఎర్రమల్ల శ్రీనివాస్ , రుక్మరావు, బెజ్జంకి ప్రభాకరాచారి ,దిలీప్, మన్మధరావు, వెంకట్రావు, లెనిన్ మొదలగువారు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా....

## - 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ .

## -త్వరలో వంద పడకల హాస్పటల్ ప్రారంభిస్తాం..., -ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సోమవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికా రం లోకి వచ్చిన 15 నెలల కాలం లో నియోజక వర్గం లో జరిగిన అభివృద్ధి,ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను ఆమె వెల్లడించారు. వివరాలు సత్తుపల్లి నియోజకవర్గం లోని వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామం లో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ కొరకు 240 కోట్లు మంజూరు ,సత్తుపల్లి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరకు 200 కోట్లు , యతల కుంట సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసిత ులకు 15 కోట్లు మరియు రేజర్ల భూ నిర్వాసితులకు 2 కోట్లు , సత్తుపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి కొరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 24 కోట్లు , ఈ జి ఎస్ నిధులు 30 కోట్లు , మరియు సి ఆర్ ఆర్ బిటి రోడ్లు 40 కోట్లు , ఎమ్ ఆర్ ఆర్ బిటి రోడ్లు కొరకు 15 కోట్లు , ఎస్డిఎఫ్ సీసీ రోడ్లు కొరకు 10 కోట్లు , సి ఎస్ ఆర్ సీసీ రోడ్లు కొరకు 4 కోట్లు , డి ఎం ఎఫ్ టి సీసీ రోడ్లు కొరకు 22 కోట్లు ను సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేయటం జరిగి ందని తెలియజేశారు. ఇంతటి అభివృద్ధికి తోడ్పడిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టి కి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు తుమ్మల కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీ ప్రత్యేక అభినందనలు తెలియజేసినరు. రాబోయే రోజుల్లో డ్వాక్రా మహిళలకు అనేక పథకాలకు రాబోతున్నాయి అని కోటి మంది మహిళలను కోటిశ్వర్లుగా చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను తీసుకి వస్తున్నారు అని తెలిపారు .ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ కింద 24కోట్లు మ ంజూరు అయ్యాయి అని విద్యపై ప్రత్యేక దృష్టి సారించి సింగరేణి ద్వారా రెండు కోట్లు నిధులు మంజూరు చేయించాం అని పేర్కొన్నారు. పట్టణం లో ఏర్పాటు చేసిన వంద పడకల హాస్పటల్ ను త్వరలో ప్రారంభిస్తాం అని సింగరేణి ప్రభావిత ప్రాంతా బాధితులను ఆదుకున ేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## బత్తుల అన్నపూర్ణ ను పరామర్శించి,ఆర్థిక సహాయం

### -అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ : ఖమ్మం రూరల్ మండలంలోని ఏదు లాపురంమున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన బత్తుల అన్నపూర్ణ ఇటీవల పరాలసిస్ కి గురై,ఖమ్మం లోని ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొంది,వరంగల్ క్రాస్ రోడ్ లోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ, వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.వారికి మరియు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఏదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,శేఖర్,అంబేత్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 20న రైతు సంఘం జిల్లా మహాసభలు

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి



ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ : ఖమ్మం రూరల్ మండలంలోని, ఈనెల 20వ తేదీన వైరాలో రైతు సంఘం జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల వరంగల్ క్రాస్ రోడ్డులో రైతు సంఘం ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయం సంక్షోభానికి గురైందన్నారు. రైతు సంఘం పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను సైతం నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితులతో వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా మహాసభల సాక్షిగా రైతుల సమస్యలపై సమర శంఖారావాన్ని పూరించనున్నట్లు తెలిపారు. కావున రైతులు, రైతు సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బానోత రాంకోటి, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్లపల్లి శంకరయ్య, మండల అధ్యక్ష- కార్యదర్శులు, మామిడి సుదర్శన్ రెడ్డి ఏలూరు భాస్కరరావు, మండల కార్యవర్గ సభ్యులు దండి రంగారావు వెన్నం భాస్కర్ రామిడి రమేష్ తద్దే రామకృష్ణ కూడా బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బోర్డు చైర్మన్‌తో ఎంపీ వద్దిరాజు భేటీ

### - ఖమ్మం రైల్వే సమస్యలపై వినతి

ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :



ఖమ్మం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, ఇతర సమస్యలపై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రైల్ నిలయంలో జరిగిన ఈ భేటీలో ఎంపీ రవిచంద్ర రైల్వే సమస్యలను ప్రస్తావించారు. పలు స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు.. కొత్త ప్లాట్ ఫాం లను విస్తరించడం, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్ల పునరుద్దరణ, అదనపు హాల్టింగ్ లు, కొత్త రైళ్ల మంజూరు వంటి ప్రధాన సమస్యలపై బోర్డు చైర్మన్ తో చర్చించారు. ఎంపీ రవిచంద్ర ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఆయన బోర్డు చైర్మన్ కు విజ్ఞాపన అందజేశారు.

## మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు ఉపాధి పనులు కల్పించాలి

### -ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలి ...
### -భూక్యా వీరభద్రం, చింత నిప్పు చలపతిరావు లు డిమాండ్
### -పల్లిపాడులో స్థానిక సమస్యలపై పర్యటించిన సిపిఎం బృందం





వైరాసూర్యమేజర్ న్యూస్:- వైరా మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డు పల్లిపాడు లో సోమవారం సిపిఎం నేతలు పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బృందాలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు స్థానిక నాయకులతో కలిసి పేదలు నివాసం ఉండే కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెక్కల మీద బ్రతికే పేదలకు మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పనులు లేకుండా కేంద్ర ప్రభుత్వం చేసిందని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉపాధి హామీ పనులు మున్సిపాలిటీ పరిధిలో కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి పనులతో సంబంధం లేకుండా పేదలకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. డబల్ బెడ్ రూమ్ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని అక్కడి బాధితులు తమ గోడు ను వినిపించారు అని వారు తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పేదలకు పట్టాలు గాని ఇంటి నెంబర్ గాని ఇవ్వలేదని సైడ్ డ్రైవ్ సక్రంగా లేక మురుగునీరు నిల్వ ఉండటం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మున్సిపల్ అధికారులు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నివాస ప్రాంతం సంవత్సర పై దృష్టి సారించాలండి డిమాండ్ చేశారు. వర్షాకాలం వరదలతో ఇళ్లలో నీళ్లు వస్తున్నాయని రోడ్డు పక్కన ఉన్న వరద కాలువను పై సైడ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ఈనెల 12న వైరా మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నా కు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. పర్యటనలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బత్తిరన్న, పారుపల్లి శ్రీనాథ్ బాబు, శాఖ కార్యదర్శి దామా వెంకటేశ్వరరావు, పెనుగొండ ఏడుకొండలు, సుల్తానా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకె సైన్స్ ఎగ్జిబిషన్

### -ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్





కల్లూరు మార్చి10(సూర్య న్యూస్): విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రిన్సిపల్ ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతిభ విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ పాల్గొని రెబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూకేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు గల విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. గత వారం రోజులుగా దీనిపై విద్యార్థులు ఈ కార్యక్రమం మీద అవగాహన పెంచుకొని ఈరోజు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు .విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతాలను విద్యార్థులు అర్థం చేసుకొని వాటిని సరళ ంగా విశదీకరించి చక్కటి ప్రయోగాలతో ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని వారే స్వయంగా ప్రయోగ పరికరాలను మన ఇండ్లలో,స్కూల్లో దొరికే వస్తువులను ఉపయోగించి తయారు చేయటం గొప్ప విషయం అన్నారు. దీనిని బట్టి విద్యార్థుల మేధోశక్తి ఏ విధంగా డెవలప్ అవుతుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రతి విషయంపై అవగాహన కలిగి, నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు .ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం పై ఆసక్తి పెరిగి వాటి లోతుల్లోకి వెళ్లి అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. శాస్త్ర సిద్ధాంతాలపై చక్కని అవగాహన చేసుకోవడమే కాకుండా, వాటిని సామాన్య పరికరాలతో అందరికీ అర్థం అయ్యేలా విశదీకరించే స్థాయికి ఎదిగారని అన్నారు. విద్యార్థులలో వైజ్ఞానిక స్ఫూర్తి పెంచడానికి ప్రతి ఏడాది ఈ విధంగా సైన్స్ ప్రదర్శన చేసి అందరు విద్యార్థులను పాల్గొనేలా చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .ఈ సైన్స్ ఎక్స్పోలో విద్యార్థులు



78 రకాల ప్రాజెక్టులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎక్స్పో ను తల్లిదండ్రులు స్వయంగా పరిశీలించి తమ పిల్లల మేధో శక్తిని చూసి సంతోషించారు. సైన్స్ ఎక్స్పోలో పొల్యూషన్ పై



ఎక్కువ మంది విద్యార్థులు ఫోకస్ పెట్టడం ఆశ్చర్యానికి గురిచేసిందని,నైట్రిక్ యాసిడ్ విశ్వవాయువులు ఏవిధంగా కంట్రోల్ చేయాలి, పొల్యూషన్ వల్ల చారిత్రాత్మక కట్టడాలు,జీవ జంతువులకు, మానవ మనుగడ కు ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని వారు తెలియజేయడం గొప్ప విష యం అన్నారు.ఫ్యాక్టరీల ద్వారా వాతావరణం లో కలిసే విషవాయువులు ఏ విధంగా తగ్గించాలి, వాటిని ఎలా నియంత్రించోచ్చు అన్న విషయంపై వారు అవగాహన కలిగి ఉండడం చూస్తే ఆశ్చర్యాన్ని గురిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

**సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు**

సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులు హైడ్రాలిక్ బ్రిడ్జి, ఆమ్ల వర్షాలు, మ్యాగ్నెటిక్ స్పీడ్ బ్రేకర్స్, పొల్యూషన్,అస్థిపంజరం,3డి ఇమేజ్,జియో సైన్స్,యాంప్లి ఫ్లేయర్ బోర్డ్,ల్యాండ్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్,నీటి చక్రం,వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,ఎకో,ఫ్రెండ్లీ ఎనర్జీ సోర్సెస్,రక్త పరీక్షలు,వాటర్ సైక్లింగ్,రవాణా వ్యవస్థలో రకాలు, కేబుల్ కార్, ఇండియన్ కరెన్సీ,డ్రిప్ ఇరిగేషన్ వంటి పలు రకాల ప్రాజెక్టులపై చక్కటి ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నాగేశ్వరావు,రామకృష్ణ,యాకూబ్, నాగభూషణం,ప్రియాంక,శ్రీలక్ష్మి, కృష్ణకుమారి,అప్పారావు, నాగరాజు,శ్వేత,చైతన్య వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీను పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలి.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-రెవెన్యూ శాఖపై అత్యధిక దృష్టి ఉంటుంది**

**-భూ చట్టాలపై పూర్తిగా అవగాహన ఉండాలి**

**-ప్రజలకు సేవా దృక్పథంతో మన విధులు నిర్వహించాలి**

**-టిటిడిసిలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ప్రతిరోజు చేయాల్సిన విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రైయినర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సిన ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.



మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ వ్యవస్థ పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయి పరిధిలో ఎప్పటికప్పుడు గమనిస్తూ నూతన పద్ధతులను త్వరగా అర్థం చేసుకోవాలని, సమస్యాత్మక పరిస్థితులలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. భూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, మనకు వచ్చే ప్రతి దరఖాస్తును చట్టం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, భూ లావాదేవీల పరిష్కారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని, నియమ నిబంధనలకు అనుగుణంగా విధులను నిజయితీగా చేయాలని అన్నారు. మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడాలని, మన పేరు గుర్తు లేకపోయినా, మన పని శాశ్వతంగా గుర్తుంటుందని అన్నారు. నిజాయితిగా పని చేయాలని, ఒకసారి దారి తప్పితే అస్థిత్వం కొల్పోతామని, కాగితాల మీద మాత్రమే ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను తెలుసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల కోసం మాత్రమే మనం ఉన్నామని గుర్తుంచు కోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎప్పుడు ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ, వర్క్, వర్షిప్ లను సమాంతరంగా బ్యాలెన్స్ చేయాలని అన్నారు. అనంతరం పని ప్రదేశాల్లో ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ మెరుగ్గా పని చేసేందుకు వీలుగా కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సురేశ్ పొద్దర్, కలెక్టరేట్ పర్యవేశకులు టి. కరుణాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి .... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు (సర్వే నెంబర్ 280 లో 6 ఎకరాల 1 గుంట)కు నిధులు కేటాయించి పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వే నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని ఉంటున్నానని, ఈ ఇంటి స్థలం నిషేదిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎల్.ఆర్.ఎస్. అవగాహన సెమినార్....

**-జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. పై ఏర్పాటు చేసిన అవగాహన సెమినార్ విజయవంతంగా ముగిసిందని జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు తెలిపారు. సోమవారం ఖమ్మం జెడ్పి సమావేశ మందిరంలో ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ విజయవంతంగా నిర్వహించామని, ఈ సెమినార్ లో నిర్మాణ సంస్థల ప్రతినిధులు, స్థలాల యజమానులు, డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు, రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది, పాత్రికేయులు, వెంచర్ ఓనర్స్, పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన పొందారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పై సభ్యులు అడిగిన వివిధ సందేహాలను పూర్తిస్థాయిలో నివృత్తి చేశామని, ఎల్ఆర్ఎస్ మాడ్యూల్ ను, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సూచనలు, మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో వివరించడం జరిగిందని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ టి. సంపత్ కుమార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎస్. రమా కిషోర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలి

**- డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక బోనకల్ పంచాయతీ ఆఫీస్ లో ఇంటి పన్నులకు వసూళ్లకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో ఇంటి పన్నులు పాత బకాయిలతో పాటు ఇప్పటివరకు కట్టించాలని, వ్యాపార సముదాయాల లైసెన్సులు రెన్యువల్ చేయాలని, మార్చి 20 లోగా పూర్తిస్థాయిలో పన్నులు వసూళ్ళు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేసవి దృష్ట్యా ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడాలని ఆయన సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలపై మల్టీపర్పస్ వర్కర్లు ప్రత్యేక శ్రద్ధవహించి ఎక్కడా చెత్త, మురుగునీరు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలపై పంచాయతీ కార్మికులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్. రమాదేవి, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి లు పాల్గొన్నారు.

# వైరల్ ఫీవర్‌తో వ్యక్తి మృతి.....



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వైరల్ ఫీవర్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామానికి చెందిన బన్నే శ్రీనివాసరావు (35) రెండు రోజులుగా జ్వరంతో బాధపడ్తున్నాడు. ఆదివారం జ్వరం ఎక్కువ అవ్వడంతో ఖమ్మం లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం తెల్లవాం౦ుజామున చికిత్స పొందుతు మృతి చెందాడు. మృతుడుకి భార్య ఇద్దరు కుమార్తెలు ఉండగా వ్యవసాయం జీవనదారంగా బతుకుతున్న కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారికి ఆధారం లేకుండాపోయిందని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

# గిరిజన ఉద్యోగుల నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలి



## -కార్మికులను కొట్టిచంపుతామని బెదిరించడం అవాస్తవం

## -సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**

గిరిజన ఉద్యోగుల నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ భూక్య.నాగేశ్వరరావు, ఏ.భాస్కరరావు అధ్యక్షులు భూక్య వెంకట్రాం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.సోమవారం రుద్రంపూర్ లోని ఐఎన్ టియూసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కాగా కొత్తగూడెం ఏరియాలోని స్టోర్ లో పని చేస్తున్న డిఎల్ఆర్ కార్మికుడిని గత కొన్ని రోజులుగా ఒక వర్గానికి సంబంధించిన వ్యక్తులు అసందర్భంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. డి ఎల్ ఆర్ ఉద్యోగి రమేష్ అనే వ్యక్తిని ఉద్యోగంలో నుండి తీసివేసి అతని ప్లేస్ లో వేరే వారి దగ్గర కొంత డబ్బులు తీసుకుని ఉద్యోగం పెట్టించే క్రమంలో రమేష్ అనే డిఎల్ఆర్ ఉద్యోగిపై అనేక ఆరోపణలు చేసి వారిని ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందన్నారు. గత నెల రోజుల నుండి పగడ్బందీ ప్లాన్ జరుగుతున్న విషయాన్ని కొత్తగూడెంలో పనిచేస్తున్నటువంటి సింగరేణి గిరిజన ఉద్యోగులు సెంట్రల్ కమిటీకి తెలియజేయడం జరిగిందని, అందులో భాగంగానే డీఎల్ఆర్ ఉద్యోగి ఏరియా కమిటీ సెక్రటరీ వాంకుడోత్ హీరాలాల్, భీముడు, దర్యా సింగ్ దగ్గరికి వచ్చి వివరాలను తెలియజేసిన ఆ విషయంపై తెలుసుకుందామని ఏరియా స్టోర్ కి వెళ్లడం జరిగిందని వివరించారు. దింతో అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని రమేష్ ను వెంటనే ఉద్యోగంలో తీసుకోవాలని కాంట్రాక్టర్, సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరిగిందని, అందుకు వారు అంగీకరించి ఉద్యోగంలో కూడా తీసుకుంటామని తెలియజేయసారని తెలిపారు. ఆ విషయాన్ని పై అధికారుల దగ్గర చర్చించి సామరస్యంగా సమస్యను పరిష్కరించి అక్కడి నుండి బయటికి రావడం జరిగిందన్నారు.అయితే కొంతమంది కావాలని పనిగట్టుకొని సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఏరియా స్టోర్ కి వెళ్లి చంపేస్తామని బెదిరిస్తున్నారని, అనేక ఆరోపణలు చేయడంలో అర్థం లేదన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు ముందు ముందు చేయొద్దని చేయడం వారి స్థాయికి తగినది కాదని వ్యాఖ్యానించారు.

1/70 యాక్ట్ గిరిజన ప్రాంతంలో ప్రశాంతమైన వాతావరణంలో అందరూ కలిసి పనిచేసుకునే దగ్గర గిరిజన ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు .ఇలాంటి విషయాలు పునరావృతం అయితే నేషనల్ కమిషన్, స్టేట్ కమిషన్ కూడా కంప్లైంట్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# రాయల్ పికిల్ సెంటర్‌ను ప్రారంభించిన తుంబూరు దయాకర్ ఏదులాపురం మున్సిపాలిటీ






**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు లో గల బ్యాంకు కాలనీ నందు రాయల కృష్ణవేణి రాయల్ పికిల్ సెంటర్ ను సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని ఆయన కోరారు.

అంతేకాకుండా ఈ పికెల్ సెంటర్ వారు ప్రజలకు మెరుగైన, రుచికరమైన పచ్చళ్లను అందించాలని ఆయన అన్నారు. ఈ వ్యాపారం దిన దినాభివృద్ధి చెంది దేశ విదేశాల్లో మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. అనంతరం రాయల కృష్ణవేణి మాట్లాడుతూ త్వరలోనే ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మరికొన్ని బ్రాంచ్ లను ప్రారంభిస్తామని ఆమె అన్నారు..

# ఆకట్టుకున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సాంకేతిక రంగాల్లో పరిశోధన, ప్రాజెక్టులను రూపొందించేం దుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు.శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన శాల నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శ నలో విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే ఆవకాశం వుందనన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# కారుమంచికి నివాళులర్పించిన:- భూక్య వీరభద్రం



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా మండలం గన్నవరం గ్రామంలో సిపిఎం పార్టీ సానుభూతి పరుడు కారుమంచి నవాకర్ అనారోగ్యంతో మృతి చెందిన సమాచారం తెలియగానే సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం వారి భౌతికయానికి పూలమా ల వేసి నివాళులు అర్పించారు కుటుంబానికి సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఆయనతోపాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు సిపిఎం వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు తూము సుధాకర్ మాగంటి తిరుమలరావు మండల కమిటీ సభ్యులు బాణాల వెంకట రావమ్మ కారుమంచి జయరాం శీలం వెంకటరెడ్డి, మల్లయ్య, పౌలు ,ఏసోబు సుధాకర్ తదితరులు పూలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు గ్రామంలో వివిధ రాజకీయ నాయకులు మిత్రులు బంధువులు వారి కుటుంబ సభ్యులు వారి భౌతికంగా గాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# విద్యార్థుల సామర్థ్యం పెంచాలి..

## -పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ ఎం వెంకటేశ్వర చారి.



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

పాధ్యాయులు విద్యార్థులకు సామర్థ్యం పెంచేలా బోధన ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి అన్నారు. మండల పరిధిలోని ఊటుపల్లి (జానకిపురం) పంచాయతీ రంగాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను, వంటగది, వంట, మెనూ ను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరును గ్రామంలో ఆరాధిశారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. పాఠశాల పనిచేసే రెగ్యులర్ ఇద్దరు ఉపాధ్యాయులు సెలవు పెట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఇద్దరు పని చేసే ఉపాధ్యాయులకు ఒకే రోజు సెలవులు ఇవ్వద్దని మండల విద్యా వనాల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా సమగ్ర శిక్ష ఫైనాన్స్ అధికారి శ్రీనివాస్ జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు, తదితరులున్నారు.

# విద్యారంగానికి బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలి..

## -ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారేకు వినతి పత్రం అందజేత



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఊటుపల్లి పంచాయతీ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను ఎస్ఎఫ్ఐ నాయకులు కలిసి విద్యారంగ సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ 6500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదలకు కృషి చేయాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, నియోజకవర్గంలో కొత్తగా కేటాయించబడిన డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని, మారుమూల ప్రాంతాల నుండి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాల కళాశాలలో సక్రమంగా మెనూ అందేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వి అఖిల్, పి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యత చాటుతాం



## -సభ్యత్వ నమోదుకు భారీ స్పందన

## - తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

ఖమ్మం, సూర్యమేజర్ న్యూస్:

ఖమ్మంలో జర్నలిస్టులు కదం తొక్కారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించిన సభ్యత్వ నమోదు సభకు విశేష స్పందన లభించింది. వివిధ జర్నలిస్టు యూనియన్ ల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ లో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు చేరారు. దీనికి ముందు ఖమ్మంలోని కాల్వొడ్డు జూబ్లీ క్లబ్ నుంచి రోటరీ నగర్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జూబ్లీ క్లబ్ వద్ద ఈ ర్యాలీని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి పాత బస్టాండ్ సెంటర్ మీదుగా జడ్పీ సెంటర్ కు ర్యాలీ చేరుకుంది. అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు నివాళి అర్పించారు. తిరిగి ప్రారంభమైన మోటార్ బైక్ ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా రోటరీ నగర్ లోని సభాస్థలికి చేరుకుంది. సభ ప్రారంభానికి ముందు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో మృతి చెందిన జర్నలిస్టులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్, పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, టీడబ్ల్యూజేఎఫ్ లో నూతనంగా చేరిన సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, కొత్త యాకేష్, కూరాకుల గోపి, జానీపాషా, తాళ్ళూరి రమేష్, పెండ్ర అంజయ్య, రాంపుడి నాగేశ్వరరావు, కొమెర వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, సుభానీ, మాధవరావు, అయ్యప్ప తదితరులు ప్రసంగించారు. మొత్తం 196 మందికి పైగా జర్నలిస్టులు తొలిరోజు సభ్యత్వం తీసుకున్నారు. మొత్తం 285 మంది జర్నలిస్టులు సభకు హాజరయ్యారైనట్లు పేర్లు నమోదు చేసుకున్నారు.

ఓ రెండు జర్నలిస్ట్ యూనియన్లు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు కొడుతూ.. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ఆరోపించారు. నాయకులుగా లబ్ది పొందుతూ.. జర్నలిస్టుల సమస్యలపై స్పందించకుండా... నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే టీడబ్ల్యూజేఎఫ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కొందరు నాటి, నేటి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలి ప్రభుత్వాల వద్ద సైంధవుల పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. యూనియన్ నిర్మాణపరమైన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇంత భారీగా తరలివచ్చి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హామీ ఇచ్చారు. నియంత పోకడలను వ్యతిరేకిస్తూ 2006లో ఫెడరేషన్ ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటాలను జర్నలిస్టులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ప్రతి సమస్యపై నికరంగా పోరాడేది ఒక్క టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఖమ్మంలో ఇంత భారీ సంఖ్యలో జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరటం హర్షనీయమని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ఖమ్మం జర్నలిస్టులను మభ్య పెట్టే రీతిలో కొందరు వ్యవహరించారని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ ఆరోపించారు. వాస్తవాలను జర్నలిస్టులకు వివరించి వారిలో చైతన్యం తీసుకొచ్చేలా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవహరించిందని పేర్కొన్నారు. వందల సంఖ్యలో సభ్యత్వం తీసుకొని టీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకూ యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే రియల్ ఫైటర్స్ టీడబ్ల్యూజేఎఫ్ లో చేరేందుకు ముందుకు రావడం గర్వకారణం అని నూతనంగా యూనియన్ లో చేరిన సయ్యద్ ఖదీర్ , దువ్వా సాగర్ వ్యాఖ్యానించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా.. ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే ఇట్టే వచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం టీడబ్ల్యూజేఎఫ్ చేరే జర్నలిస్టులకు కండువాలు కప్పి స్వాగతించారు. రాష్ట్ర నాయకులకు జిల్లా కమిటీతో పాటు నూతన సభ్యులు శాలువాలు కప్పి పూల మొక్కలు ఇచ్చి సన్మానించారు. నాయకులంతా ఐక్యతను చాటుతూ చేయి చేయి కలిపి సమిష్టి అభివాదం చేశారు. సభ ప్రారంభానికి ముందు యూనియన్ కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు అతిథులను వేదిక మీదకు ఆహ్వానించారు. చివరిలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాగుల్ మీర, విష్ణు, శ్రీధర్, రామకృష్ణ నాయక్, నాగమణి, రామచంద్రమూర్తి, పాషా, అర్షద్, ఉపేందర్, ఫయాజ్, శరత్, సతీష్, రిషి, మూర్తి, నర్సింహారావు, పత్తి శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధుల సేవలో హ్యూమన్ రైట్స్ సొసైటీ

## -పలువురి మన్ననలు పొందుచున్న నిర్వాహకులు ఆదూరి ఆనందం, మణి దంపతులు.

వైరా సూర్యమేజర్ న్యూస్:

వైరా బహుజన అభ్యుదయ సేవా సమితికి అనుబంధ సంస్థగా నడుస్తున్న హ్యూమన్ రైట్స్ సొసైటీ గత కొంతకాలంగా సామాజిక కార్యక్రమాలలో భాగంగా మానవ హక్కులు -చట్టాలపై మహిళలకు, విద్యార్థిని, విద్యార్థులకు, దివ్యాంగులకు, ఫీల్డ్ వర్కర్స్ కు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తూ వారిని చైతన్యపరుస్తున్న విషయం తెలిసిందే.అదే క్రమంలో నిరాశ్రయులకు సహాయ కార్యక్రమాలను చేపడుతుంది. అందులో భాగంగా ఆయా గ్రామాలలో ఉన్న నిరుపేద వృద్ధులకు "అవ్వకు అన్నం పెడదాం " అనే కార్యక్రమం ద్వారా మధ్యాహ్న భోజనాలను అందిస్తుంది. అందులో భాగంగా గన్నవరం గ్రామంలో ఉన్న నిరుపేద వృద్ధులు 15 మందికి చీరెలు, షర్ట్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బహుజన అభ్యుదయ సేవా సమితి ప్రెసిడెంట్ ఆదూరి మణి మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం మాకు సంతృప్తినిస్తుందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఎవరైనా సహాయం చేయాలని ఉంటే మాతో కలిసి పనిచేయవచ్చని కోరారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ బహుజన



అభ్యుదయ సేవా సమితికి హ్యూమన్ రైట్స్ సొసైటీ, వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి లు అనుబంధంగా ఉన్నాయని, ఈ సంస్థల ద్వారా సామాజిక మరియు సహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా సంస్థతో కలిసి స్వచ్ఛందంగా వివిధ స్థాయిలలో కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు. స్వచ్ఛందంగా పనిచేస్తున్న ప్రతి సభ్యునికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ దిరిశనపు పురుషోత్తం, కారుమంచి దావీదు తదితరులు పాల్గొన్నారు.

# 94 లక్షలు రూపాయలు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## - చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



వేంసూరు మండల పరిధిలోని యర్రగుంట పాడు గ్రామం లో సోమవారం నాడు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ 94 లక్షలు రూపాయలు ఎస్ టి సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినరు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ టి ,ఎస్ సి సబ్ ప్లాన్ కింద మొత్తం 23 కోట్ల 81 లక్షలు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన శ్రీకారం మొదలు పెట్టడం జరుగుతుంది అని తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను 200 కోట్ల రూపాయలు తో మన నియోజకవర్గం కు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి , ఉప ముఖ్య మంత్రి వర్యులు బట్టి కి, ఖమ్మం జిల్లా మంత్రివర్యులు తుమ్మల కి, పొంగులేటి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు యర్రగుంటపాడు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో అందిస్తాము అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు ప్రజలు అందుతున్నాయి అని తెలియజేసారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కీ సహకరిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ కి, ఖమ్మం జిల్లా మంత్రివర్యులు కు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎం ఆర్ ఓ ఎంపీడీఓ,స్పెషల్ ఆఫీసర్, పి ఆర్ ప్రభుత్వ అధికారులు,వేంసూరు మండలం,యర్ర గుంటపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు వితరణ



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
మండల పరిధిలోని రాజుపాలెం హై స్కూల్ విద్యార్థులకు సోమ వారం నారాయణపురం గ్రామా నికి చెందిన శ్రీ కోగంటి సత్యనారాయణ కుమార్తె రజిత 5000 రూపాయలు విలువ గల క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మర్రి యశోద, వ్యాయామ ఉపాధ్యాయుడు తల్లపరెడ్డి గోపిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి (70)

కల్లూరు సూర్య మేజర్ న్యూస్

మార్చి 10 :



మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన అరిగెల కృష్ణయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలో గల మమత హాస్పిటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడి చారు కృష్ణయ్య కు తన సతీమణి సుశీల వీరిద్దరి మధ్య ఇద్దరు కుమార్తె లు ఇద్దరు కుమారులు ఉన్నారు విషయం తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు హుటా హుటిన మమత హాస్పిటల్ కి వెళ్లి కృష్ణ కుటుంబ సభ్యులను పూర్తి స్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు అందులో భాగంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కలుగజేశారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....



ఎన్ని ఏళ్ళు గడిచినా పాఠశాల్లోనీ విద్యార్థి దశ మళ్ళీ తిరిగి రానిది.. కానీ నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడానికి ఇటీవల కాలంలో గెట్ టుగెదర్ (ఆత్మీయ సమ్మేళనం) వంటివి ప్లాన్ చేస్తున్నారు పూర్వ విద్యార్థులు.. కలిసి చదువుకున్నారు పదవ తరగతి పూర్తి చేసుకుని పాతికేళ్ళు అయింది.. వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు.. పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోటుకు చేరి చిన్ననాటి స్నేహాన్ని , అల్లరిని , పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. కూసుమంచి మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివి పాతికేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా నాటి పూర్వ విద్యార్థులందరూ ఆదివారం ఓ చోట కలిశారు.. ఈ ఆత్మీయ సమ్మేళనానికి కూసుమంచి వేదిక అయింది .. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా పలకరిం చున్నారు.. అందరూ కలిసి ఆట పాటలతో సందడి చేశారు..అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. చాలా సంవత్సరాల తర్వాత అందరూ కలవడంతో చివరిగా తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి అందరూ కలిసి గ్రూపుగా ఫోటో తీసుకున్నారు..

# భగవద్గీత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే పవిత్ర గ్రంథం

-భగవద్గీత విలువలు గల జీవన మార్గం.
-బాల్యం నుంచే భగవద్గీత చదవడం అలవర్చుకోండి.
- సత్తుపల్లి ఏసిపి రఘు.
-ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత బహుమతులు.



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
భగవద్గీత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే పవిత్ర గ్రంథం. విలువలతో కూడిన జీవన మార్గం. కనుక విద్యార్థి దశ నుంచే దీనిని చదవటం అలవర్చుకోవాలని సత్తుపల్లి ఏసిపి రఘు అన్నారు.ఇస్కాన్( ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్నెస్) ముంబై వారి ఆధ్వర్యంలో ఇటీవల సత్తుపల్లిలో విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను అందజేసి "వాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్" అంశంపై పోటీలు నిర్వహించారు. విజేతలకు సోమవారం జోహార్ నగర్ శ్రీకృష్ణ మందిరంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏసీపీ రఘు, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు, ఇస్కాన్ ప్రతినిధి నరసింహ పూజ దాస్ అతిథులుగా పాల్గొన్నారు.సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏ సి పి రఘు మాట్లాడుతూ బాల్యం నుంచే భగవద్గీత చదవడం వలన విద్యార్థులలో మానసికస్థైర్యము ,నైతిక విలువలు, ఆధ్యాత్మిక విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. తద్వారా భవిష్యత్తుకు బాటలు ఏర్పాటు చేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఎంఈఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ భగవద్గీతలోని ప్రతి శ్లోకము విద్యార్థుల్లో క్రమశిక్షణ, అంకిత భావం , సమయస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు . జీవన విధానంలో, కష్ట సమయాలలో మనం సరి అయిన నిర్ణయాలు ఎలా తీసుకోవచ్చు అనేది భగవద్గీత చదవడం వలన తెలుస్తుందన్నారు.ఇస్కాన్ ప్రతినిధి నరసింహ పూజ దాస్ మాట్లాడుతూభగవద్గీత జీవన గ్రంథం అన్నారు. మానవాళి మనుగడ దశ, దిశను సూచించే గ్రంథం అనిఅన్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తత్వాన్ని బోధించడం ద్వారా శాంతి స్థాపనకు కృషి జరుగుత ుందన్నారు. వాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్ పై నిర్వహించిన పోటీలలో టాలెంట్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం, కే పి ఆర్ గౌతమ్ మోడల్ స్కూల్, మదర్ తెరిసా టెక్నో స్కూల్, వాణి విద్యాలయం, గీతాంజలి విద్యాలయం, త్రివేణి స్కూల్ లకు చెందిన 835 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులుచే బహుమతులు, మిగిలిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. శ్రీకృష్ణ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ అధ్యక్షులు కంచెటి రమేష్, సృజన సాహితి సంస్థ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు , ఆయా పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు....జిల్లా స్థాయిలో విజేతలు.........జిల్లాస్థాయిలో కెపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ కు చెందిన అఫీఫా( ప్రథమ స్థానం), విశ్వశాంతి విద్యాలయం కు చెందిన లోహిత శ్రీ (3వ స్థానం) , టాలెంట్ స్కూల్ కు చెందిన గీతిక (3వ స్థానం), వాణి విద్యాలయం కు చెందిన నాగ వర్షిత( 4 వ స్థానం), జోషిత్( 5వ స్థానం), మదర్ తెరిసా పాఠశాలకు చెందిన వర్షిని ( 5వ స్థానం) సాధించి అతిధులచే బహుమతులు అందుకున్నారు.

## సాగర్ జలాలను చివరి సాగు పంట భూముల వరకు అందిస్తాం

-నీటిపారుల శాఖ ఎస్ఈ గాలి వాసంతి




బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
బీబీసీ కెనాల్ కు విడుదలైన సాగర్ జలాలను ఎస్ ఈ జి.వాసంతి, మధిర ఈ ఈ రామకృష్ణ, బోనకల్ డి ఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, మధిర డి ఈ నాగ బ్రహ్మయ్య తో కలిసి పరిశీలించారు. బీబీసీ కెనాల్, కలకోట మేజర్, ఆళ్లపాడు మైనర్, నారాయణపురం మేజర్, రాపల్లి మేజర్లను పరిశీలిస్తూ అధికారులకు తగు సూచనలు చేశారు. బోనకల్లు బ్రాంచి కెనాల్ పరిధిలోని ప్రతి ఎకరానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీరు సరఫరా చేసేందుకు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జీరో రెగ్యులేటర్ కొణిజర్ల నుంచి 21 రెగ్యులేటర్ వరకు అన్ని షట్టర్లను క్లోజ్ చేసి బీబీసీ కెనాల్ కి నీటి సరఫరా చేస్తున్నామన్నారు. రైతులు సాగు నీటిని సద్వినియోగం చేసుకొని తోటి రైతులకు సహకరించాలన్నారు. చివరి భూముల వరకు సాగు నీటిని సరఫరా చేసి పంటలను కాపాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ఈ ఈ రామకృష్ణ, డి ఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, నాగ బ్రహ్మయ్య, జేఈ లు రాజేష్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం (సూర్య బ్యూరో):





త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ఎన్నికల్లో వాడిన స్టాట్యూటరీ సామాగ్రి కాకుండా ఇతర సామాగ్రిని అవసరం మేరకు వాడుకోవాలని, పనికిరాని వానిని స్క్రాప్ గా తొలగించాలని అన్నారు. భద్రతా సిబ్బందికి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వెపన్ బ్యారక్ ఇంకనూ కావాల్సిన సౌకర్యాల కల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిదులు ఎన్. తిరుమల రావు, పి. శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి కె.ఏ. స్వామి కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఎస్. పి. పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు,అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై మార్చి 20 వరకు సర్వేలు

## - 20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు
## - ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి,- భూ సమస్యలు పరిష్కరించాలి
## - వారబందీ రద్దు చేసి నిరంతరం నీటి సరఫరా చేయాలి
## - వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి
## - మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రజా సమస్యలపై ఈ నెల 10 నుండి 20 వరకు ఇంటింటి సర్వేనిర్వహించనున్నామని, మార్చి 20 నుండి 30 వరకు ఆయా మండల, ము న్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా ఇంతవరకూ ఇచ్చిన హామీలను అమలు చేయ్యలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాలు రేషన్ కార్డు లేకపోవడంతో చాలా కుటుంబాలకు అమలు కావడం లేదన్నారు. రుణమాఫీ నాలుగు ధఫాలుగా చేసినా ఇంకా పూర్తి కాలేదన్నారు. రైతుభరోసాది అదే పరిస్థితి అన్నారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయడానికి ఉపాధి హామీ పనులకు లింక్ పెట్టడం వల్ల చాలా మంది నష్టపోనున్నారన్నారు.18 ఏళ్లు నిండిన మహిళలకు 2500 రూపాయల పథకం ఇంకా ప్రారంభంకాలేదన్నారు. కౌలు రైతులకూ భరోసా ఇస్తామని చెప్పారే తప్ప అమలుకుపూనుకోలేదన్నారు. సన్న రకాల బోనస్ ఇంకా పెండింగ్‌లో చాలా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నారే తప్ప ఎక్కడా ఇళ్లనిర్మాణాలు ప్రారంభం కాలేదన్నారు. ఆరుగ్యారంటీల అమలు కోసం రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి సిపిఎం కార్యకర్తలు సర్వే చేయనున్నారని తెలిపారు. సోమవారం నుండి 20వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, అనంతరం 20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు జరుగతాయన్నారు. భూభారతి బిల్లును అమలు చేసి భూ సమస్యలు పరిష్కరి ంచాలన్నారు. రఘునాధపాలెం మం డలం శివాయిగూడెం కాలనీలోని పేద లకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. 2012లో 3 వేల మందికి అక్కడ పట్టాలు ఇచ్చారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాటి పట్టాలను రద్దుచేయాలని చూడగా ఆందోళనలు చేశామ న్నారు. ఇల్లు కట్టని వారి పట్టాలు రద్దు చేస్తామని అధికారులు చెబుతు న్నారని, ఇంకా 900 మంది ఇల్లు కట్టుకోలేదని అన్నారు. వీరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**- వారబంధిని రద్దు చేయాలి**

నీటి సరఫరా లేక సాగర్ ఆయకట్టు ఎండిపోతోందని, వెంటనే వారబందీ పద్ధతిని రద్దు చేయాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు ఎన్ఎస్‌పికి రావడంతో వైరా నుండి సత్తుపల్లి ప్రాంతానికి ఇబ్బంది లేదని, బిబిసి కెనాల్ కింద పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. వెంటనే వారబందీ పద్ధతిని రద్దు చేసి నిరంతరం నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పల్లెల్లో పాలన అస్తవ్యస్థంగా ఉందని, వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎ%శీ% రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు రావాలి

### -డీసీఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని డిసిఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు సూచించారు.మండల కేంద్రంలో మాటూరి సుగుణమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్ర మును సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల కేంద్రం కు వచ్చేవారికి వేసవి నుంచి ఉపశమనం పొందేందుకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ చలివేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు మరి ంత ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎం సుబ్రహ్మణ్యం,మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు,ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త రమేష్, దోసపాటి చంద్రశేఖర్,రేగూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిజే ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు 9వ రోజుకు చేరిన సందర్భంగా, సోమ వారం ఖమ్మం ఎంపిజే జిల్లా ప్రధాన కార్యాలయంలో, పేద ముస్లిం లకు నిత్యావసర సరుకుల కిట్ లను పంపిణీ చేశారు. ముఖ్య అతిధిగా ఎంపిజే ఫౌండర్ మెంబర్ , ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ జాఫర్ మతీన్ హాజరై కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వలె, ఈ సంవత్సరం కూడా రంజాన్ మాసం లో, పేద ముస్లిం లకు నిత్యవసర సరుకులు అందించడం బాధ్యత గా భావిస్తున్నాము. ఎంపిజే ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షం వహించి, శాంతి, న్యాయం కోసం పాటుపాడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షులు ఎం. ఏ. గఫార్, కోశాధికారి ఎం.డి. హకీమ్, కార్యదర్శి ఎం.డి. రజబలి, సభ్యులు గఫార్, హుసేన్ మియా, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మసీదులలో పారిశుధ్య పనులు నిర్వహించాలి

### బి ముస్లిం మైనార్టీ రూరల్ జేఏసీ వినతి



**ఖమ్మం మార్చి 10 :** ఈద్గా తోపాటు పలు మసీ దులలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతూ సోమవారం ఏదుల పురం మున్సి పాలిటీ కమిషనర్ కు ముస్లిం మైనార్టీ రూరల్ జెఏసి నాయకులు వినతిపత్రం సమర్పించారు. మసీదు పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టటం , బ్లీచింగ్ చల్లడం , మురికి కాల్వలను శుభ్రప రచడం , వీధిదీపాలు వెలిగేలా పర్యవేక్షించడం చేయాలని కోరారు. అదేవిధంగా ఈద్గా ప్రాంతంలో కూడా పారిశుద్ధ పనులు చేపట్టటం తోపాటు పండగ నమాజు రోజు అక్కడ టెంట్లు , నీటి సౌకర్యం ఇతర మౌలిక వసతులు కల్పించాలని ముస్లిం మైనార్టీ రూరల్ జేఏసీ నాయకులు షేక్ గౌస్, షేక్ నజురుద్దీన్, షేక్ మస్తాన్, షేక్ అబూబకర్, రషీద్ , జబ్బార్ , మోహిన్ ,జాఫర్ ,రఫీ, మస్తాన్ ,గౌస్ పాషా ,మస్తాన్ ఖాన్ ,షరీఫ్, యాసిన్ తదితరులు వినతి పత్రం సమర్పించే బృందంలో పాల్గొన్నారు.

## గురుదక్షిణ ఫౌండేషన్‌కి కుట్టుమిషన్లు అందజేత

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**



వైరా లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ సం యుక్త ఆధ్వర్యంలో గురుదీక్షణ ఫౌండేషన్ లో శిక్షణ పొందిన మహిళ లకు క్లబ్బులు ఆధ్వర్యంలో సోమవారం నాలుగు కుట్టుమిషన్లను అందించారు ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ గురుదక్షిణ ఫౌండేషన్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జివిస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై సర్వే

### -ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రస్థాయి ఎఫ్ ఎల్ ఎన్ శాంపిల్ సర్వే.



**వైరా, ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ః-**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు ఎలా ఉన్నాయనే దానిపై విద్యాశాఖ సోమవారం నుంచి సర్వే ప్రారంభిం చింది.చతుర్విధ ప్రక్రియలు సాధించే లా కృత్య ధార బోధన కొనసాగేలా మండల విద్యాశాఖ పాఠశాలలో పలు కార్యక్ర మాలు చేపట్టింది.మార్చి పదోవ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల స్థా యి శాంపిల్ సర్వే నిర్వహించబడుతుందని ఏన్కూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు కూరాకుల సైదయ్య తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన పాఠశాలల లో విద్యార్థుల భాషా..గణిత సామర్థ్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకు నేందుకు ఈ సర్వే నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు .విద్యాం ర్థులు సొంతంగా రాయడం చదవడం ఇందులో భాగం కాగా..వారి చదువులు ఎలా కొనసాగుతున్నాయనే దాని పై ఖమ్మం జిల్లాలో 50 పాఠశాలలోని రెండవ తరగతి విద్యార్థులతో సర్వే చేపట్టారు. అందులో భాగంగా..మండల కేంద్రమైన ఏనుకూరులోని పిఎస్ పాఠశాల నందు స ర్వే నిర్వహించారు.ఈ సర్వే మండలంలో మూడు రోజులు పాటు కొనసాగు నుండ గా సర్వే అనంతరం వారి సామర్థ్యాలకు తగ్గిన విధంగా అభ్యాసన జరుగుతుందా.. లేదంటే మెరుగైన బోధన ఎలా అందించాలనే దానిపై తదుపరి నివేదికల ద్వారా వి ద్యాశాఖ నిర్ణయం తీసుకోనుంది. మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సర్వే నిర్వహించేందుకు వచ్చిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ బి.సింధు రెండవ తరగతి విద్యార్థుల తెలుగు..ఆంగ్లం మరియు గణితము నందు విద్యార్థులు సామర్థ్యాలు నమోదు చే స్తారు.ఈసర్వే ఆధారంగా భవిష్యత్ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.ప్ర భుత్వ పాఠశాలల్లో..ప్రైవేట్..క ార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభ్యాసన ప్రక్రియల ను మెరుగుపరి చేందుకు విద్యాశాఖ అనేక కార్యక్రమాల అమలు చేస్తుందని..తొలి మెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తుండగా ఈ కార్యక్రమం అమలు తీరుపై ఎఫ్ ఎల్ ఎన్ శాంపిల్ సర్వే మూడు రోజులు పాటు మండలంలో చేపట్టనున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ తో పాటు సిఆర్పి లచ్చిరాం కృష్ణ ప్ర సాద్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 11 మార్చి 2025

# పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి.....

**-రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు**
**-ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి**
**-చుక్కనీరు వృధా కాకుండా సమర్థవంతంగా నీటి నిర్వహణ జరగాలి**
**-రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్.**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలుఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురి ంచేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం ఆందోళనలు చేయడం, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ లు వాసంతి, వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# పదో తరగతి విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ పై అవగాహన కార్యక్రమం

**వైరా, ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ః-**

ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రీ ఫైనల్ ఎగ్జామినేషన్స్ లో ఓఎంఆర్ షీట్ పై అవగాహన కల్పించే నిమిత్తం ఇంగ్లీషు..గణితం పరీక్షలకు ఓఎంఆర్ షీట్ ని ఇవ్వ డం జరుగుతుంద అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైద య్య తెలిపారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఓ ఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని కూరాకుల సైదయ్య నిర్వహించారు. రాష్ట్రంలో మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ నా లుగో తేదీ వరకు పదవ తరగతి పరీక్ష జరగనున్నాయి. ఈ పరీక్షల్లో ప్రతిరోజు ఓఎం ఆర్ పత్రాలను విద్యార్థులకు ఇస్తారు. అందులో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్ లెట్ సంఖ్యను తప్పకుండా రాయాలి. దానిపై సంతకం చేయాలి. ఇంగ్లీష్ పరీక్ష సందర్భంగా ఓఎంఆర్ షీట్లు పై ఏమి రాయాలి..ఏమి రాయకూడదు అనే దానిపై వి వరించారు. పార్ట్ ఏ..లో విద్యార్థుల సమాచారం ఉందని అవి సరిగా ఉన్నవో లేవో చూసుకోవాలని..రూమ్ నెంబరు..ఆన్సర్ షీట్ బుక్ లెట్ నెంబర్లు వేయాలని మరి యు విద్యార్థి సిగ్నేచర్ చేయాలని ఆయన తెలిపారు. ఓఎంఆర్ షీట్ ను అడ్డంగా కా నీ



నిలువుగా గాని మడవకూడదు అని విద్యార్థులకు ఆయన తెలిపారు. ఈ సంవ త్సరం విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్లెట్ ఇవ్వబడుతు ందని..ఫిజిక్స్..బయా లజీ పరీక్షలకు12 పేజీల ఆన్సర్ బుక్ లెట్ ఇవ్వబడుతుంది అని తెలిపారు. విద్యా ర్థికి సంబంధించిన మరికొన్ని వివరాలుఅందులో ముందుగాని ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు ఒక్కసారి చెక్ చేసుకోవాలని..వివరాలలో తప్పులు ఉన్న ఆ ఓ ఎంఆర్ తనది కాకపోయినా వెంటనే ఇన్విజి లేటర్ కి చెప్పాలని..వారిచ్చే ఇతర నా మినల్ రోల్ పత్రంలో నెమ్మదిగా సరియైన వివరాలు రాయాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు,శ్రీధర్,పుల్లయ్య,శంకర్ రావు,చంద్ర ప్ర కాష్ ,వర్జినియా,హత్తి రామ్,శ్రీరామ్మూర్తి,కృష్ణవేణి పాల్గొన్నారు.

# బాలిక ప్రతిభకు ప్రోత్సాహకం.



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని జక్కేపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థిని చదువులో అత్యంత ప్రతిభను కలిగిన విద్యార్థులకు గ్రామానికి చెందిన తిప్పని వీరారెడ్డి 5000 రూపాయలు ఇస్తానని ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం గండి వీరబాబు, స్రవంతి దంపతుల కూతురు అయిన గండి బ్లెస్సి అనే విద్యార్థిని ఎంపిక కావటం జరిగింది. వారికి 5000 రూపాయలు నగదు అందించి, కష్టబడి చదివి ప్రయోజకులు అవ్వాలని వీరారెడ్డి సూచించారు. అనంతరం వీరారెడ్డిని పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యా యులు టి. రాంకోటి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాస రావు, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ కొత్త ఇందిరమ్మ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బి. ధర్మాబాయి, రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేంద్ర, జానీ మియా, కృష్ణలత, లక్ష్మీనారాయణ, నారాయణ, జ్యోతి,పుష్ప,హుస్సేన్ గ్రామస్తులు అభినందించారు...

# వీరమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన సిపిఎం మండల కార్యదర్శి రాజశేఖర్..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని పోచారం గ్రామానికి చెందిన మాజీ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి దుబ్బరి మైసయ్య తల్లి దుబ్బరి వీరమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు.. విషయం తెలుసుకున్న సిపిఎం కూసుమంచి మండల కమిటీ కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ కార్యవర్గ సభ్యులు శ్రీలం గురు మూర్తి , బిక్కసాని గంగాధర్ తాళ్లూరి వెంకటేశ్వరరావు శాఖ కార్యదర్శి రెడ్డి మల్ల వెంకటయ్య, ఆచారి ఇర్రి రంగా, వెంకన్న ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు..



సూర్య www.suryaa.com

మంగళవారం 11, మార్చి 2025

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మున్ముందు కొనసాగించాలి : ఉద్యమకారుల సంఘం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మున్ముందు కొనసాగించాలని ఉద్యమకారుల సంఘం నాయకులు కోరారు. పాల్వంచ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో 2013 మార్చి 10 తెలంగాణ ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పిన మిలియన్ మార్చ్ కార్యక్రమానికి ఆనాటి పొలిటికల్ జేఏసీ అధ్యక్షులుహాప్రొఫెసర్ కోదండరాంహానాయకత్వంలో సకల జనులు పాల్గొని ట్యాంకు బండి ముళ్లకంచెలను బద్దలు కొట్టి తెలంగాణ జెండాను ఎగరవేసి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. మిలియన్ మార్చ్ లో లక్షలాది మంది పాల్గొని తెలంగాణ 2014 జూన్ 2 న సాధించుకున్నామన్నారు. మండలాల్లో ఉన్న జేఏసీ నాయకులను ఉద్యమకారులను కలుపుకుని మిలియన్ మార్చ్ స్ఫూర్తి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం, కట్టుబడికి రూ 5 లక్షలు, ఉద్యమకారులకు పెన్షన్ ప్రకటించినవి కాకుండా రాష్ట్ర సాధక ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు,ఉచిత ప్రయాణ కార్డులు,ఉద్యమకారుల సంక్షేమ బోర్డును పది వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బరగడి దేవదానం,నబీ సాహెబ్,పగడాల కరుణాకర్ రెడ్డి,మంజూరు, శనగ రామచందర్ రావు,వన్నాపురం శ్రీనివాసరావు, బుడగం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రంగంలో మహిళలు ముందంజలో ఉన్నారు

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలంఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్)–** మహిళ అనేది జీవితంలో మూడు దశలని పుట్టినప్పుడు చిన్న పాపగా యవ్వనములో అమ్మాయిగా, పెళ్లయినప్పుడు శ్రీమతిగా అనురాగాన్ని పంచే చెలిగా ఆత్మీయతను కురిపించే భార్యగా మహిళలకు మనదేశంలో అంత ప్రాధాన్యత ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసిన అనంతరం శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ మహిళలు జీవితం బాల్యం నుండే ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ తన జీవితాన్ని కొనసాగిస్తూ ఉంటుందని, ఎన్ని బాధలు ఉన్నా ఎంతో ఓపికతో ఇటు తల్లిదండ్రులకు, తోబుట్టువులకు సమాధానాలు చెబుతూ తన జీవితాన్ని తన బాధ్యతను నెరవేరుస్తుందన్నారు. మగవారికి దీటుగా ప్రతి రంగంలో మహిళలు ముందంజలో ఉన్నారని, చదువు విషయంలో కానీ, ఉద్యోగాలపరంగా గాని మహిళలు ఎంతో సహనంతో తమ విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రభుత్వాలు మహిళా సాధికారత దిశగా అనేక రకాల ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. అందుకే సమాజంలో మహిళలను అబల కాదు సబల అని కీర్తిస్తూ ఉంటున్నారని, చదువుల తల్లి సరస్వతి స్త్రీ అని, స్త్రీని దేవతల చూడడం ఆమెని జాగ్రత్తగా కాపాడుకోవడం అనేది అనాదిగా మన రక్తంలోని జీర్ణించుకో పోయిందన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా భిలాయిలో ఐఐటి రెండో సంవత్సరం చదువుతున్న సోయం వాసవి బాలికకు రూ 50 వేల చెక్కు అందించారు. మహిళాదినోత్సవం పురస్కరించుకొని మహిళలకు సన్మానం చేశారు. అనంతరం మహిళలు అధికారులకు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, ఏటీడీవో రాధమ్మ, డాక్టర్ ప్రవళిక, సాత్విక, ఎస్టీవో సుభద్ర, మాధవి, సంధ్యా, ప్రమీల బాయ్,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న శ్రీ జ్యోతి అనాధ వృద్ధాశ్రమాన్ని, రైటర్ బస్తిలో ఉన్న సత్య సాయి అనాధాశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి వృద్ధులకు, మానసిక వికలాంగులకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన వృద్ధులకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలన్నారు. జ్యోతి అనాధ వృద్ధాశ్రమంలో రిజిస్టర్స్ సరిగా లేకపోవడం వలన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## పైలాన్ నిర్మాణం కోసం స్థలాన్ని ఎంపిక చేసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఈ వారం రోజుల్లో శంకుస్థాపన జరగనున్న దృశ్య తొలుత ఏర్పాటు చేయనున్న పైలాన్ నిర్మాణానికి జెకె కాలనీ బస్ స్టాప్ వెనకాల గల స్థలాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఎంక్యూ క్వాటర్ ఉన్నందున వెంటనే కూల్చివేసి పైలాన్ నిర్మాణానికి సిద్ధం చేయవలసిందిగా హెల్త్ డిపార్ట్మెంట్ డీ ఈ విద్యాసాగర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. అయితే బుధవారం నుండి క్వార్టర్స్ ను కూల్చే పనులు ప్రారంభిస్తామని డి ఈ అన్నారు.

### ప్రత్యామ్నయంగా మాకు షెల్టర్ చూపండి- నిర్వాసితులు

### అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం-ఎమ్మెల్యే

ప్రస్తుతం సింగరేణి కి చెందిన ఎం క్యూ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న ఓపెన్ కాస్ట్ నిర్వాసితులు ఎమ్మెల్యేకు తమ గోడు ఇలా వినిపించారు. తమకు ప్రత్యామ్నయంగా స్థలం చూపితే ఇండ్లు కట్టుకుంటామని శాసనసభ్యులు కోరం కనకయ్యను వారు అభ్యర్థించారు. మంతిని ఫైల్ బస్తీలో ఉంటున్న మా ఇళ్లను సింగరేణి సంస్థ అధికారులు ఖాళీ చేయించి ప్యాకేజీ ఇచ్చారని, అనుకూలమైన స్థలం చూపకపోవడంతో అప్పటినుండి మేము ఈ కోటర్స్ లో ఉంటున్నామని, హఠాత్తుగా ఖాళీ చేసి వెళ్ళమంటే మేము ఎక్కడికి వెళ్లాలని అంటున్నారు. దానికి ఎమ్మెల్యే సమాధానం ఇస్తూ...అయితే త్వరలోనే అర్హులైన భూ నిర్వాసితులకు స్థలం చూపెడతామని, ప్రస్తుతం క్వార్టర్స్ ను ఖాళీ చేసి వెళ్లాలని ఎమ్మెల్యే అన్నారు.

## రవన్న వర్ధంతి జయప్రదం కోసం ప్రచారం నిర్వహించిన అరుణోదయ కళాకారులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 11న ఖమ్మంలో జరిగే సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రతిఘటనోద్యమ సారది అమరజీవి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం ఇల్లెందు మండలం ఎల్లాపురం లో అరుణోదయ కళాకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, అరుణోదయ రాష్ట్ర నాయకులు జోగా కాంతారావు, జిల్లా నాయకులు చంద్రకళ,కల్తి రామ్మూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.

## గోమాతను రక్షించిన అధికారులు, స్థానికులు.



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణ పరిధిలో కోర్టు వెనుక భాగంలో గల ఖాళీ స్థలంలో పాడుబడ్డ బావిలో సూడి ఆవు పడిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న .రెవెన్యూ, పంచాయతీరాజ్, ఫైర్ డిపార్ట్మెంట్, న్యాయవిభాగ శాఖల సిబ్బంది సాకారంతో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్, గుడిపూడి కోటేశ్వరరావు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, చైతన్య నాయుడులు కాపాడటం జరిగింది.

## సిపిఐ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని సంగం సిపిఐ గ్రామ శాఖ మహాసభ భత్తుల గోపాలకృష్ణ ఇంటిదగ్గర బానోత్ రవి అధ్యక్షతన సోమవారం జరిగింది. దీనిలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు , రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాదం మాట్లాడుతూ కమ్యూనిస్టులు విశాల దృక్పథం కలిగి ఉంటారని, సిపిఐ పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని ఇప్పటివరకు దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి లేదన్నారు. ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో 10లక్షల ఎకరాలు భూస్వాముల భూములు పేదలకు పంచిపెట్టిందని, ఈ ప్రాంతంలో అమరజీవి వీ సంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు ప్రజా ఉద్యమాలు నిర్మించి పేద ప్రజలకు భూములు పంచిపెట్టి వ్యవసాయ కూలీలు రైతాంగ పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఎర్రజెండా పార్టీ సిపిఐదని కొనియాడారు. నూతన శాఖ కార్యదర్శిగా రెంటాల సుందర్ రావు, సహాయ కార్యదర్శిగా చిలకంటి దుర్గారావు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సభలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రావు సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు రైతు సంఘం మండల కార్యదర్శి బానోత్ రంజిత్, బానోత్ రవి, బత్తుల గోపాలకృష్ణ, సాయిలి శ్రీను, అపోజి సత్యం, పిల్లి కృష్ణ, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని వెంకటేష్ ఖని గుట్టపై స్వయంభూగా వెలిసిన శ్రీ భూనీల సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణమహెూత్సవంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయతో అందరూ బాగుండాలని కోరుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువాతో సన్మానం చేశారు.

సూర్య www.suryaa.com

మంగళవారం 11, మార్చి 2025

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

## ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు





**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని రేగళ్ల గ్రామం మద్దెలగూడెం గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు కొమరం వెంకటేశ్వర్లు , సనప అశ్విని , పిజ్జా నాగేశ్వరరావు ల ఇందిరమ్మ ఇంటికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం భూమి పూజ చేసారు. అనంతరం రేగళ్ల గ్రామంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల పాలిట వరమన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచిస్తుందని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ , కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికుల సంక్షేమానికి బిఎంఎస్ కృషి





COAL INDIA LIMITED
(A Maharatna Company)
MP&IR DIVISION
Coal Bhawan Premise No 4, MAR Plot No AF-III
AA-1A, New Town, Rajarhat, Kolkata 700156
CIN L23109WB1973GOI028844
Phone: 033 2324 4112, Fax – 033 2324 6527
E-Mail: gmmpnir.cil@coalindia.in
Website - www.coalindia.in

Director (Personnel)- ECL/BCCL/CCL/WCL/NCL/MCL/SECL
Director (T/CRD) - CMPDIL

Constitution of "Women's Welfare Committee" in Subsidiaries of CIL

On the occasion of 50th Foundation Day of CIL and Internation Women's Day-2025, it has been decided to constitute a "Women's Welfare Committee" consisting of women employees of subsidiary (i.e. Executives as well as Non-Executives) headed by a Senior women Executive (preferably of E-7 Grade or higher), for deliberating issues related to welfare of women employees of the subsidiary.

The committee may convene its meeting on quarterly basis and may submit its recommendations to Director (Personnel) of the subsidiary for welfare of women employees of the concerned subsidiary.

Recommendations of the committee may be implemented through Welfare Dept. of the concerned subsidiary.

## కోల్ ఇండియా మాదిరిగానే సింగరేణిలో కమిటీ వేయాలి

## ఏంఎస్‌నేత లక్ష్మారెడ్డి కృషి ఫలితం గానే...

## ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్

**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)–** దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమంలో పనిచేస్తున్న మహిళ అధికారులకు కార్మిక వర్గానికి ప్రత్యేక సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ ను యాజమాన్యం అంగీకరించిందని ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి మాధవ నాయక్ పేర్కొన్నారు. ఈమెరుకు సింగరేణిలో కూడా మహిళా ఉద్యోగులకు కార్మికులకు ప్రత్యేకంగా సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలని కోల్ ఇండియా యాజమాన్యం ప్రత్యేకించి సర్కిల్ జారీ చేసినట్లు తెలిపారు. కాగా గత నెల 25వ తేదీన అపెక్స్ కమిటీ సమావేశంలో కూడా అంగీకారం జరిగిందని,ఈ ఒప్పందం పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. బిఎంఎస్ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్చార్జి లక్ష్మారెడ్డి కృషి ఫలితంగానే ఆల్ ఇండియా యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ వల్ల నష్టపోతున్నా లబ్ధిదారులకు న్యాయం చేయండి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )–** తెలంగాణ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇప్పుడు యాప్ లో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 అని విభజించడం వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని ప్రగతిశీల యువజన సంఘం పీ వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను ప్రామాణికంగా చేసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారు. కావున క్షేత్ర స్థాయిలో పరిశీలించి అభివృద్ధి ఫలాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు చేరేలా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, ఎల్ 3 నందు ఉన్న కొంత మంది గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారని వారిని అనర్హులుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. కానీ వాస్తవానికి ఎల్ 3 లిస్ట్ నందు ఉన్న వారి లో కొందరు ఆర్థిక స్థోమత లేక దళారుల మోసం వల్ల ఇళ్లు వచ్చి కూడా కట్టుకోలేదని, బిల్లులు కూడా తీసుకోలేదని కానీ ఇప్పుడు వాళ్ళ పేర్లు ఎల్ 3 లో ఉండటం వల్ల వాళ్ళు అనర్హులుగా ప్రకటించడం జరిగిందని ఇలా అయితే నిజమైన లబ్ధిదారులు, పేదలు నష్టపోతున్నారని కావున అలాంటి వారిని గుర్తించి ఎల్ 1 లో వారి పేర్లు వచ్చే విధంగా పునర్ పరిశీలించి మరొక సారి ఫీల్డ్ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

## ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ 6500 కోట్ల ఉపకార వేతనాలు విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో గురుకుల, ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాల నిర్మించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచేలా చర్యలు తీసుకొని, ఆశ్రమ పాఠశాలలో ఇతర వసతి గృహాల్లో సక్రమంగా మెనూ అమలయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ నియంత్రించి ఫీజులను నియంత్రించాలని కోరుతూ వివిధ డిమాండ్స్ ఉన్న వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలంలో బి.ఎం.ఎస్. చెప్పిందే నిజమైంది

## నాడు వేలంపాటు వద్దన్నా సంఘాలు కార్మికులకు క్షమాపణ చెప్పాలి

## ఏబికేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** రాజకీయ ప్రేరేపితంగా ఎఐటియుసి, ఐఎన్టియుసి కార్మిక సంఘాలు కేసిఆర్ ప్రభుత్వంతో కలిసి సింగరేణి యాజమాన్యాన్ని వేలంలో పాల్గొనకుండా అడ్డుకోవడం వల్ల సింగరేణి సంస్థ గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఏడాది రూ 5000 కోట్ల టర్నోవర్ నష్టం, రూ 1000 కోట్ల నికర లాభ నష్టం చవిచూసిందని ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. సోమవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్కొత్తగూడెం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో అయన మాట్లాడారు. 2019 నుంచి బిఎంఎస్. అనేక వేదికలపై బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొంటేనే సింగరేణికి లాభం అని చెబుతూ వచ్చిందన్నారు. బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి సింగరేణి బొగ్గు గనులు కేటాయించాలని కోరగా, వేలంపాటలో పాల్గొంటేనే గనులు సింగరేణికే కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే బి.ఎం.ఎస్. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, గత బిఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఏఐటియూసి, ఐఎన్‌టియూసి కార్మిక సంఘాలతో సహ కొన్ని జాతీయ కార్మిక సంఘాలని చెప్పుకునే వాళ్ళు గత కేసిఆర్ ప్రభుత్వ విషవలయంలో పడి రాజకీయ కారణాలతో కేంద్రం ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందనే తప్పుడు ప్రచారం చేసి కార్మికులను తప్పుదోవ పట్టించాయన్నారు. దాంతో కోయగూడెం ఓసి 3, జెవిఆర్ ఓసి 3గనులు ప్రైవేట్ సంస్థల చేతిలోకి వెళ్లిపోయాయని, ఈ పరిస్థితికి బాధ్యులైన కార్మిక సంఘాలు కార్మికులకు క్షమాపణ చెప్పాలని బిఎంఎస్. డిమాండ్ చేస్తోందన్నారు. వేలం ద్వారా గనులు పొందితే రాష్ట్రానికి కేవలం 4 శాతం టాక్స్ మాత్రమే చెల్లించాలని, కానీ పాత విధానంలో నేరుగా గనులు కేటాయిస్తే 14 శాతం టాక్స్ చెల్లించాల్సి వస్తుందన్నారు. 2019 నుండి సింగరేణి వేలంలో పాల్గొంటే నేడు సత్తుపల్లి ఓసి3, కోయగూడెం ఓసి3, శ్రావణపల్లి, కే.కే, చెన్నూరు సౌత్ బ్లాక్, గాజులగూడెం, అన్నిశెట్టిపల్లి,పెనగడప, చర్ల 1,2 గనులన్నీ సింగరేణి చేతిలో ఉండేవన్నారు. సింగరేణికి అదనంగా ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో పాటు రూ 1000 కోట్ల అదనపు లాభాన్ని ఇచ్చేవని, వేల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లబించేదని కానీ, రాజకీయ కారణాలతో కార్మిక సంఘాలు సంస్థ అభివృద్ధిని అడ్డుకోవడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శిసారంగపాణి మాట్లాడుతూ ఏఐటియూసి, ఐఎన్‌టియూసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో, జన్కొ నుండి రావలసిన బకాయిలు రూ 35,645 కోట్లు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. 2025 ఏప్రిల్ మొదటి వారం వరకు బకాయిలు చెల్లించకపోతే, సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు బి.ఎం.ఎస్. సిద్ధమవుతోంది అని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జి.వి. కృష్ణారెడ్డి, ఆర్ జి 2 ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి కుమారస్వామి, కార్పొరేట్ ఏరియా సెక్రటరీ ఉట్ల గణేష్, ఫిట్ సెక్రటరీ భూక్య శ్రీను, ఏఎల్‌పి ఫిట్ సెక్రటరీ కృష్ణ, కాంట్రాక్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇనుపనూరి నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్ బాబుకు శ్రద్ధాంజలి ఘటించిన కార్మిక నేతలు

## కుటుంబానికి ఆర్థిక సహకారం అందజేత



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని ఆనందగని కోల్ ట్రాన్స్ పోర్ట్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న ఈసం శేఖర్ బాబు ఫిబ్రవరి 17న జూలూరుపాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మరణించిన మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యుడు ఈసం శేఖర్ బాబు కర్మల సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటం వద్ద ఐఎఫ్టియు, ఐఎన్‌టియుసి, ఏఐటియుసిలకు చెందిన కార్మిక నాయకులు నివాళు లర్పించారు. మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకు లు కే.వాసు,చిన్ని,రామ చందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తమతో పాటు డ్రైవర్ గా పనిచేస్తూ ఈసం శేఖర్ బాబు ఎంతో కలివిడిగా కార్మికుల అందరితో కలిసిమెలిసి ఉండే వాడని ఆయన జ్ఞాపకాలను వారు మననం చేసుకున్నారు. ఆయన మరణం తోటి కార్మికు లకు విషాదాన్ని మిగిలించిందని ఆయనకు మోటార్ కార్మిక సంఘాల తరఫున జోహార్లు అర్పిస్తున్నట్లు,వారి కుటుంబా నికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం శేఖర్ బాబు తల్లికి సహచర కార్మికులు రూ 39 వేలు, ఎస్ఆర్ఎల్‌టి యాజమాన్యం రూ 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకు లు శంకర్,శ్రీనివాస్,రఘుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో ఐటీడీఏను ఏర్పాటు చేయాలి... రామ్మూర్తి నాయక్

**-గిరిజనుల హక్కుల కోసం పోరాటాలు: జగన్**

**-తండాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి: భూక్యా నరసింహ**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని లాల్సింగ్ తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య మండల 4 వ మహాసభ ఆదివారం సాయంత్రం భూక్యా మల్సూర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఐటీడీఏ భద్రాచలంలో ఉండటం వలన గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఖమ్మం నగరంలో ఐటీడీఏ ను ఏర్పాటు చేసి ట్రై కార్ లోన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత గిరిజనుల పోడు భూములకు పట్టాలు అందజేయాలని అన్నారు. అనంతరం తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మాట్లాడుతూ.. జిల్లాలోని గిరిజనుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి ఎలాంటి సౌకర్యాలు, నిధులు గాని మంజూరు చేయకుండా వదిలేయడంతో తండాలలో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామపంచాయతీ కార్యాలయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక**

మహాసభల అనంతరం 13 మందితో కూసుమంచి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా భూక్య వీరన్న, ప్రధాన కార్యదర్శిగా మల్సూర్ లు ఎన్నికయ్యారు. మండలంలోని గిరిజనుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, సంఘం మండల నాయకులు భూక్య ప్రసాద్, భూక్య శ్రీకాంత్, భూక్య ప్రశాంత్, ధరావతు మల్సూర్, రాములు నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

**-కులదురాంకార హత్యపై తీర్పు హర్షనీయం**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి కారేపల్లి మార్చి 10)రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో దోషులకు కోర్టు ఉరి, జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించటం హర్షనీయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరావు అన్నారు. సోమవారం కారేపల్లిలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో అమృతను ప్రణయ్ కులాంతక వివాహం చేసుకోవటంతో జీర్ణించుకోలేని అమృత తండ్రి మారుతిరావు అలుద్యెన ప్రణయ్‌ను హత్య చేయటానికి సుఫారీ గ్యాంగ్‌కు అప్పగించి హత్య చేయించాడన్నారు.ఈ హత్యలో పాలుపంచుకున్న రెండోవ ముద్దాయికి ఉరి శిక్ష, మిగితా వారికి యావజ్జీవ శిక్ష విధించటంతో కులదురాంకారులకు చెప్పుపెట్టువంటిద న్నారు. భవిష్యత్తులో కులదురాంకారులు భయపడే విధంగా తీర్పు ఉందని, న్యాయస్థానాలపై విశ్వాసం పెరిగేలా తీర్పు ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు యనమనగండ్ల రవి, గిరిజన సంఘం నాయకులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్, బానోత్ బన్సీలాల్ కెవిపిఎస్ నాయకులు ఎజ్జు రత్నం, తలారి దేవ ప్రకాష్, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, సురబాక ధనమ్మ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ జన్మదిన వేడుక

**-ఆత్మీయ స్నేహ బంధానికి 40 వసంతాలు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అంకిత భావంతో పనిచేసిన సీనియర్ జర్నలిస్టు జర్నలిస్ట్ సూర్య నారాయణ జన్మదిన వేడుక ఘనంగా జరిగింది.ఇల్లెందులో 1984లో పత్రికా రంగంలో అడుగుపెట్టి వివిధ దిన పత్రికలలో పని చేసిన సీనియర్ జర్నలిస్ట్ యస్.వి. సూర్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్, ఆర్. భవానీ సింగ్ సూర్యనారాయణను సన్మానించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందులోను, ఖమ్మంలోను యస్.వి. సూర్యనారాయణ 'ఇండియన్ ఎక్స్ప్రెస్', 'ఆంధ్రప్రభ' దినపత్రికలకు కరస్పాండెంట్గా, విజయవాడలో కరస్పాండెంటీగా, సబ్ ఎడిటర్గా పని చేసారని గుర్తు చేసారు. వృత్తిలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ఎంతో కష్టపడి పనిచేసి, నిజాయితీగా అంకిత భావంతో విధులను నిర్వర్తించిన జర్నలిస్ట్ గా సూర్యనారాయణ గుర్తింపు పొందారని ఆయన ప్రసంశించారు. తాను 1984, 1985 సంవత్సరాలలో ఖమ్మంలో వారితో కలిసి రిపోర్టర్లుగా పనిచేసే అవకాశం కలిగిందని అన్నారు. ఖమ్మంలో జర్నలిజం 40 వసంతాలు పూర్తి చేసుకున్నదని, తమ స్నేహం కూడా 40 వసంతాలు పూర్తి చేసుకున్నదని, ఈ సంతోషకమైన విషయం మరువ లేనిదని స్పష్టం చేసారు. అప్పట్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు పది మంది మాత్రమే వుండేవారని, జర్నలిస్టులందరిలో సూర్యనారాయణ వయసులో చిన్నవాడని, ఎంతో చురుకుగా, ఉత్సాహంగా పని చేసేవాడని ఆయన కొనియాడారు. ఇండియన్ ఎక్స్ప్రెస్లో ఎన్నో వ్యాసాలను వ్రాసి ప్రజల ఆదరణను పొందారని, పాత్రికేయ రంగంలో ఇటువంటి జర్నలిస్టులు అరుదుగా వుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇల్లెందులో 'ఉదయం'కు, కర్నూలులో 'ది గార్డియన్'కు రిపోర్టర్గా పనిచేసిన సూర్యనారాయణ సీనియర్ జర్నలిస్టులందరికీ సుపరిచితుడని అన్నారు.

ఆనాటి జర్నలిస్టులలో సూర్యనారాయణక' కు ప్రత్యేక స్థానం వుండేదని, అందరూ ఆయనను అభిమానించేవారని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజులలో ఖమ్మంలో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్, కంప్యూటర్స్, బస్ పాసులు లేవని, అప్పుడు ప్రింట్ మీడియా ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని, వార్తా పత్రికల ద్వారా వార్తలు అందించటంలో జర్నలిస్టులు విశేషంగా కృషి చేసారని, జిల్లా పాత్రికేయరంగ చరిత్రలో అప్పటి రోజులను సువర్ణాక్షరాలతో లిఖించవచ్చునని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఆనాడు ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా పని చేయడం ఒక గొప్ప అవకాశంగా భావించేవారని, జర్నలిస్టులను ప్రజలు ఎంతో గౌరవించేవారని అన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పాత్రికేయ మిత్రులకు , సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అత్యంత ఆత్మీయంగా జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో స్వాతంత్ర సమరయోధుడు

**-కొమ్మినేని జగ్గయ్య (86)మృతి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని ఆరెగూడెం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు కొమ్మినేని జగ్గయ్య (86) చికిత్స పొందుతూ మృతి చెందాడు.నేలకొండపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం లో ప్రధమ చికిత్స చేయించారు.పరిస్థితి విషమించటంతో హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడు కు భార్య. ఇరువురు కుమార్తెలు,కుమారుడు ఉన్నారు.గ్రామాభివృద్ధిలో కీలకంగా పని చేశారు. ఇప్పటికీ అనేక మందికి సహాయ సహకారాలు అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. ఆయన మృతదేహం ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వడ్డె జగన్,మాజీ ఎంపీటీసీ మార్తి సైదయ్య, కాంగ్రెస్ నాయకులు కె.భాస్కర్ రావు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## నేటి మంత్రి పర్యటనను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి సూర్య మేయర్ న్యూస్**

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమా చార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి పర్యటన ను విజయవంతం చేయాలని క్యాంపు కార్యాలయం ఇం చార్జీ తుంబూరు దయాకర్రెడ్డి కోరారు. సోమవారం ఆయన మండల నాయకులతో పర్యటన గురి ంచి చర్చించారు. మండలంలోని అనాసాగారం, సదాశివాపురం, నేలకొండపల్లి, చెరువుమాధారం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, చెన్నా రం, మోటాపురం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు, ప్రారంభో త్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా కార్యకర్తలు, అభి మానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నేలకొం డపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారా ములు,యవజన నాయకులు గుండా బ్రహ్మం, కడియాల నరేష్ లు కార్యాలయంలో కలిసి వివిధ సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మెడిసిన్ సీటు సాధించిన మంగాపురంతండా విద్యార్థిని ప్రియాంక



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని మంగాపురంతండా కు చెందిన ధనావత్ ప్రియాంక మెడికల్ పీజీ సీటు ను సాధించింది.మారుమూల గ్రామానికి చెందిన ప్రియాంక తండ్రి వెంకటేశ్వర్లు ప్రభు త్వ టీచర్ గా పని చేస్తున్నారు. ఖమ్మం లోని కేంద్రీయ విద్యాలయం లో విద్య ను అభ్యసించారు.ఏపీలోని విజయవాడ లో సిద్దార్థ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసింది. 69 వేల ర్యాంకు ను సాధించింది.ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపురి మెడికల్ కాలేజీలో ఎండీ.ఎంఎస్. గైనకాలాజిస్ట్ పీజీ సీటు సాధించింది.గిరిజన తండా కు చెందిన ప్రియాంక ప్రభుత్వ సీటు ను సాధించటం పట్ల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు అభినందించారు.